


# కర్నూలు | నంద్యాల
# వార్త



6 నవంబర్ , 2024 బుధవారం పేజీలు 4


## మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ది రిటైల్ మండిమర్చంట్ అసోసియేషన్ సభ్యులు



**బనగానపల్లెరూరల్, నవంబర్5, ప్రభాతవార్త:**
రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలికసదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని బనగానపల్లె పట్టణానికి చెందిన ది రిటైల్ మండి మర్చంట్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య సారథ్యంలో ఇటీవలే నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో టంగుటూరి శీనయ్య సహకారంతోనే బనగానపల్లె ది రిటైల్ మండిమర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులుగా జక్కా శ్రావణ్‌ను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం మండిమర్చంట్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, టంగుటూరి శీనయ్యలను పూలమాలలు, శాలువలతో ఘనసంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె పట్టణం వ్యాపారానికి అనువైన ప్రాంతమన్నారు. దీంతో వ్యాపారులు బనగానపల్లెకు వచ్చి తమ వ్యాపారాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. అలాగే నూతనంగా ఏర్పాటైన ది రిటైల్ మండి మర్చంట్ సభ్యులతో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడారు. మండి మర్చంట్ అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని వారికి భరోసానిచ్చారు. అలాగే వారి వారి వ్యాపారాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరు ఐకమత్యంతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జక్కా నాగరాజు, జక్కా సుబ్రహ్మణ్యం, జక్కా గోపాల్, ఆయిల్ రమణ, ఆకుల శంతనుడు, ఆకుల రామకృష్ణ, జి.వి.కృష్ణ, ఎస్.ఎస్.ఎం.మురళీ తదితరులు

## అనర్హత ఎంబీబీఎస్ ఎండి.. వైద్య సేవలు ఆపై.. కనుమరుగు

**- ఎన్ ఎం సి 34 చట్టం ఇతనికి వర్తించదా..**

**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 5, ప్రభతవార్తః**
కర్నూలు నగరంలోని గత కొద్ది సంవత్సరాలు నుండి రాహిల్ మాలిక్ అనే ఎం బి బి ఎస్ ఎండి వైద్యుడు ఇతర దేశాలలో నేషనల్ మెడికల్ కమిషన్ ఎగ్జామ్ పాస్ అవకుండా కర్నూలులో గత ఐదు సంవత్సరాల నుండి రెండు క్లినిక్‌లలో వైద్యసేవలు చేస్తు వచ్చాడు. ఈరెండు క్లినిక్‌లే కాకుండా నగరం చాల మటుకకు హాస్పిటల్స్ మరియు ఇతర క్లినిక్‌లలో కూడ కన్సల్టెషన్ డాక్టర్‌గా పనిచేశారని ప్రధానంగా ఎన్ఆర్ పేటలోని రెండు క్లినిక్‌లలో ఎక్కువగా పనిచేశారని దీనికి సంబంధించి కొందరు ఏపీ మెడికల్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేయగా దీనికి సంబంధించిన రెండు పాలిక్లినిక్‌లకు నోటీసులు జారీచేశారు. నిజానికి నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసి)చట్టం 2019లోని సెక్షన్ 34ప్రకారం స్టేట్ లేదా నేషనల్ రిజిష్టర్‌లో నమోదు చేసుకోకుండా భారతదేశంలో మెడికల్ ప్రాక్టీస్ చేసే ఏవరైనా గరిష్ఠంగా ఒక సంవత్సరం జైలు శిక్ష, ఐదు లక్షలరూపాయల జరిమాన విధించవచ్చు లేదా రెండు జరగవచ్చు. కానీ ఇతను చేస్తున్న విషయం ఏపి ఎంసి ద్వారా సమాచారం కర్నూలు జిల్లా వైద్య అధికారులకు ఇతనిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఫిర్యాదుదారుడు వాపోతున్నారు. అనర్హత ఎంబిబిఎస్ వైద్యుడు గత కొద్ది నెలలుగా కనుమరుగయ్యాడు. దీనికి సంబంధించిన జిల్లా వైద్యాధికారి డా.వై ప్రవీణ్‌కుమార్‌ను వివరణ కోరగా రాహిల్ మాలిక్ అనే వైద్యుడు రష్యాలో ఎంబిబిఎస్ చేసినట్లుగా మరియు ఇండియాలో నేషనల్‌మెడికల్ కౌన్సిల్ ఎగ్జామ్ పాస్ అవకుండా వైద్యసేవలు చేస్తున్న విషయం మాకు తెలిసిందని దీనికి సంబందించి రెండు పాలిక్ క్లినిక్‌లలో మేం విచారణ చేయగా అతను కొద్ది నెలల నుండి రావడం లేదని వైద్యం చేయడం లేదని అతని వైద్యాన్ని నిలిపివేశాడని మాకు తెలియవచ్చిందనా న్నరు. తదుపరి చర్యలు ఏమైనా ఉంటే తెలియజేస్తామన్నారు.

# సిప్లేన్ పర్యాటక హబ్‌గా.. శ్రీశైలం..!

- ఈనెల 9వతేదిన విజయవాడ నుంచి శ్రీశైలం సిప్లేన్ సర్వీసులు
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- ఏర్పాట్లను ముమ్మరంగా కొనసాగిస్తున్న జిల్లా అధికార యంత్రాంగం
- శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి పర్యవేక్షణ
- తిరుమల తిరుపతి తరహాలో శ్రీశైల అభివృద్ధికి శ్రీకారం
- ప్రకాశం బ్యారేజ్ పున్నమి ఘాట్ నుంచి శ్రీశైలం డ్యామ్ పాతాళగంగ వరకు సిప్లేన్ సర్వీసులు




**దేశంలోనే ఎంతో ప్రసిద్ధి గాంచిన..**
పుణ్యక్షేత్రాలలో భక్తులకు సరైన సమయంలో ఆధ్యాత్మిక సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో సరికొత్త నిర్ణయం తీసుకుంది. ఈనెల 9వతేదిన శ్రీశైలం పర్యక హబ్‌గా సిప్లేన్ సర్వీసులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరగనుంది. గత రెండు వారాల నుంచి జిల్లా కలెక్టర్ రాజాకుమారి, జిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్ రాణా, శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సిప్లేన్ సర్వీసులపై ప్రారంభోత్సవ పనులను ముమ్మరంగా పరిశీలన కొనసాగిస్తున్నారు. విజయవాడ ప్రకాశం బ్యారేజి పున్నమి ఘాట్ నుంచి శ్రీశైలం డ్యామ్ పాతాళగంగ వరకు సీప్లేన్ సర్వీసు సేవలను ప్రారంభించనున్నారు.





**ఆత్మకూరు,నవంబర్05,ప్రభాతవార్త:**
ఎన్నో దశాబ్దాల నుంచి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రీశైలం అభివృద్ధికి మరో అడుగు ముందుకు వేశారని చెప్పవచ్చు. దేశంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన బ్రహ్మరాంభిక మల్లికార్జున స్వామి ఆలయాలను సందర్శించేందుకు నలుమూలాల నుంచి భక్తాదులు అధిక సంఖ్యలో తరలి వస్తున్నారు. ఇదే తరహాలోనే విజయవాడలో వెలసిన కనకమ్మ అమ్మవారి ఆశీస్సుల కోసం భక్తాదులు ఎంతో మంది తరలి వస్తున్న నేపధ్యంలో అతి తక్కువ సమయంలోనే భక్తులకు మెరుగైన సేవలు అందించే దిశగా సీప్లేన్ సర్వీసులను ప్రారంభించేందుకు టిడిపి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని చెప్పవచ్చు. 2017 సంవత్సరంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకాశం బ్యారేజి సమీపంలోని పున్నమి ఘాట్ వద్ద సిప్లేన్ ట్రైల్ రన్ నిర్వహించిన సందర్భాలు ఉన్నాయి.

• వివరాలు 2లో


## మార్కెట్‌యార్డులో అక్రమాలకు చెక్‌పెడతాం

**: ఎమ్మెల్యే పార్థసారథి**
**ఆదోని,నవంబరు 5,ప్రభాతవార్త**
పట్టణంలోని జాతీయ వ్యవసాయ మార్కెట్ యార్డులో అక్రమాలకు ఇక నుండి చెక్ పెడతామని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. మంగళ వారం సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌తో కలిసి మార్కెట్‌యార్డును ఆకస్మిక తనిఖీ చేశారు. అందులో భాగంగా మార్కెట్‌యార్డులో గల రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. అలాగే అక్కడ పనిచేస్తున్నటువంటి కూలీలను,హమాలీలను,గుమాస్తాలను కలిసి వారి యొక్క సమస్యలు అక్కడ జరుగుతున్నటువంటి విషయాలపై క్షుణ్ణంగా మాట్లాడారు. మార్కెట్ యార్డులో మౌలిక సదుపాయాలపైన మార్కెట్‌యార్డు సెక్రటరీతో ఆరాతీశారు. అనంతరం ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ ఇక్కడున్నటువంటి అన్ని సమస్యలు నేను తెలుసుకున్నానని ప్రజలకు, రైతులకు, కూలీలకు, హమాలీలకు ఉన్న ఇబ్బందులను నేను తెలుసుకున్నానని ఆయా సమస్యల పరిష్కారం కోసం సిఎం దృష్టికి తీసుకెళ్లి పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఇంతకుముందు జరిగినటువంటి అక్రమాలకు చెక్‌పెట్టి ఎక్కడా కూడా అక్రమాలు జరుగకుండ చూసే బాధ్యత నేను తీసుకుంటానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్, తహశీల్దార్, వ్యవసాయ మార్కెట్ యార్డు సిబ్బంది తదితరులున్నారు.



## పాడిపరిశ్రమపై దృష్టి సారించండి

**: ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**



**నందికొట్కూరుటౌన్, నవంబర్ 5, ప్రభాతవార్త :**
పాడిపరిశ్రమపై దృష్టి సారించాలని పశుసంవర్ధక శాఖ అధికారులు, సిబ్బందికి నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య సూచించారు. మండలంలోని అల్లూరు గ్రామంలో మంగళవారం 21వ అకిలభారత పశుగణన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జయసూర్య ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గ రైతాంగంలో చాలా మంది వ్యవసాయంతో పాటు పాడిపరిశ్రమనే నమ్ముకుని జీవిస్తున్నారన్నారు. వ్యవసాయంలో రైతన్నలకు చేదోడుగా ఉన్న ఎద్దులు, అదేవిధంగా పాల దిగుబడితో కుటుంబాలకు అండగా నిలుస్తున్న బర్రెల అరోగ్యంపై సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి రైతన్నలకు సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం నుంచి పాడిపరిశ్రమ నుంచి రైతాంగానికి వచ్చే సబ్సిడీల గురించి సంబంధిత శాఖ అధికారులు వివరించి వాటిని సద్వినియోగం చేసుకునేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పశుగణన కార్యక్రమం చాలా ముఖ్యమైనదని, రైతులు అధికారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 28, 2025 వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ షన్ముఖ రాజు, అనిమల్‌హస్పెండరీ అసిస్టెంట్ మనోహర్, హర్షవర్ధన్, తెదేపా మండల కన్వీనర్ భాస్కరరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ ముర్తుజావలి, సున్నంపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## యురేనియం తవ్వకాలు జరగవు..

- ఆందోళన చెందవలసిన అవసరం లేదు..
- ప్రజల సంక్షేమానికి కృషి చేసే పార్టీ టిడిపి



**దేవనకొండ,నవంబరు 5,ప్రభాతవార్త**
మండలంలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్ పరిసర ప్రాంతాల్లో యురేనియం తవ్వకాలు జరగవని గ్రామాల ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని టిడిపి జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి,పత్తికొండ,కోడుమూరు ఎమ్మెల్యేలు కెఈ శ్యాంబాబు,బొగ్గుల దస్తగిరి,ఆలూరు, కోడుమూరు టిడిపి ఇంచార్జులు వీరభద్రగౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, జనసేన ఆలూరు ఇంచార్జ తెర్నేకల్ వెంకప్పలు అన్నారు. మంగళవారం కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్ లోని శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి ఆలయ ఆవరణలో ఎన్‌డిఏ కూటమి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి నాయకులు,ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి యురేనియం తవ్వకాలపై విషప్రచారం చేయడం జరిగిందన్నారు. తవ్వకాలకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని వివరించారు. ఎవరికైనా సందేహాలు ఉంటే ఒక్కో గ్రామానికి ఇద్దరిని చొప్పున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ల వద్దకు తీసుకెళ్లి వారితో మాట్లాడిస్తామన్నారు. యురేనియం తవ్వకాలు చేపట్టడం లేదని ఇది ప్రతిపక్షాల విషప్రచారమేనని అన్నారు. ఎన్‌డిఏ కూటమి ప్రజా,రైతు సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను సహించలేక ప్రజల్లో వ్యతిరేకత రావాలని ఇలాంటి దుష్ప్రచారాన్ని వైసిపి వారు చేపడుతున్నారని ఆరోపించారు. సమావేశానికి హాజరైన కోటకొండ,కప్పట్రాళ్ల గ్రామ మహిళలు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఇక్కడికి వచ్చి యురేనియం తవ్వకాలపై స్పష్టమైన విషయం చెప్పాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఇలాగే ఉంటాయని స్పష్టం చేశారు. అందుకు స్పందించిన టిడిపి నాయకులు మాట్లాడుతూ కలెక్టర్‌తో చెప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కప్పట్రాళ్ల బొజ్జమ్మ,మాజీ ఎంపిపి రామచంద్రనాయుడు, మండల కన్వినర్ విజయ భాస్కర్‌గౌడ్, టిడిపి నాయకులు ఉచ్చీరప్ప, బడిగెంజల రంగన్న,ఈదుల దేవరబండ సుభాన్,కప్పట్రాళ్ల మల్లికార్జున,మల్లెపల్లె రంగడు,మలకన్న, మల్లికార్జునగౌడ్, రాజశేఖర్‌గౌడ్, శాంతికుమార్,చిట్యాల రామాంజనేయులు, కప్పట్రాళ్ల, బేతపల్లి,చెల్లెలచెలిమిల,వెలమకూరు సర్పంచ్‌లు చెన్నమ నాయుడు,మహేశ్వరరెడ్డి,చిన్న రామప్ప,భాస్కర్ వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## వేసవికాలంలో.. చెరువులకు నీటిని అందిస్తాం


**: డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి**



**ప్యాపిలి నవంబరు6 ప్రభాతవార్త:**
వేసవికాలంలో చెరువులకు హంద్రీనీవా నీటిని అందిస్తామని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని జలదుర్గం గ్రామంలో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పక్షాన కూటమి ప్రభుత్వం నిలుస్తుందని, అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నదని స్పష్టం చేశారు. ఒక్క రైతు కూడ నష్టపోకుండ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎన్నికలలో ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాలను అర్హులైన వారందరికి అందిస్తామని తెలిపారు. ఇప్పటికే దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లను ఉచితంగా ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు ప్రస్తావించిన సమస్యలను ఎమ్మెల్యేగా దగ్గరుండి పరిష్కరిస్తామని ప్రకటించారు. జలదుర్గం నుండి నేరెడుచర్లకు 21 కిలోమీటర్ల దూరాన్ని 12 కిలోమీటర్లకు తగ్గించే విధంగా రోడ్డు ఏర్పాటుపై అధికారులతో చర్చిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండ అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు. నిర్లక్ష్యంచేసే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జలదుర్గం గ్రామంలో ఎస్సీ కాలనీలో ఎస్సీ కమిటిహాల్ కావాలని, దోభిఘాట్ నిర్మించాలని కోరుతూ ఎమ్మెల్యే కోట్లకు వినతిపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లక్కసాగరం లక్ష్మిరెడ్డి, ఎద్దులదొడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎమ్పీపి ఆర్.రాఘువేంద్ర, ఆర్.నాగరాజు, ఖాజాపీరా, ఎస్‌కె.వలి, ప్రతాప్‌రెడ్డి, రమణగౌడు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి

**: ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్**
**పత్తికొండ,నవంబరు 5,ప్రభాతవార్త**
సిఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి అని ఎమ్మెల్యే శ్యాంకుమార్ అన్నారు. మంగళవారం స్థానిక తెదేపా కార్యాలయంలో సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. సిఎం సహాయనిధి పేదలకు పెన్నిదని అన్నారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సిఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. నియోజకవర్గ పరిధిలోని 10మంది బాధితులు ఓబులేష్,శ్రీనివాసులు,సునీల్‌కుమార్,వై ఎర్రమ్మ,సి అనసూయమ్మ,కె శ్రీకాంత్,జే సుంకమ్మ,ఎం రామగోవిందు,ఎం రఘుబాబు,విష్ణువర్ధన్‌రెడ్డిలకు మొత్తం రూ.9లక్షల88వేలు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందచేసినట్లు తెలిపారు. కష్టకాలంలో తమకు ఆర్థిక సహాయం అందించిన సిఎం చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్‌లకు లబ్దిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## వైసిపి నేతలకు తొత్తులుగా మారిన అధికారులు

**: బుగ్గన బందువుకు భూమి కట్టబెట్టారు**
**: అప్పుఅడుగుతుంటే చంపుతామని బెదిరింపులు**
**: పని కల్పిస్తామని విదేశాలకు తీసుకెళ్లి చిత్రహింసలు**



**నంద్యాల, నవంబరు5, ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల జిల్లాలో వైసిపి నేతలకు సహకరిస్తూ తమ భూమిని అప్పటి అర్థిక మంత్రి బుగ్గన బందువు బీఆర్సి బుగాంగరెడ్డి కి అక్రమంగా రెవెన్యు అధికారులు అన్‌లైన చేశారని పాణ్యం మండలం గోరుకల్లు గ్రామానికి చెందిన సురేష్‌బాబు మంగళగిరి గ్రీవెన్సు లో వినతి పత్రము ఇచ్చినట్లు మంత్రి ఫరూక్ చెప్పారు. మంగలవారము టిడిప కేంద్ర కార్యాలయాంలో జరిగిన గ్రావెఎన్సు లో సురేషబాబు టిడిపి నాయకులకుతనకు జరిఇన అన్యాయాని వివరించారు. దీనిపై నాడు ప్రశ్నిస్తే పోలీసులతో బెదిరించారని వారిక అక్రమంగా అన్‌లైన్ చేసిన 14సెంట్లనరు రద్దు చేసి ఈ అక్రమాలకు సహకరించిన అదికారిపై చర్యలు తీసుకోవాలని గ్రీవెన్సు లో నేతలకుపిర్యాదు చేశారు. అర్జిని స్వీకరించి రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి ఫరూక్ న్యాయం చేస్తామని బాదితునికి హామీ ఇచ్చారు. అప్పుఉగా ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వమని అడుగుతుంటే తనను తన కుట ంబ సభ్యులను చంసేస్తామని చింతల చెరువు వెంకటేశ్వరరెడ్డి అనే వ్యక్తి బెదిరిస్తున్నాడని అవసరము అంటే ఇంటి కాగితాలు తాకట్టు పెట్టి రూ 32లక్షలు అప్పుగా ఇచ్చామని ఇప్పుడు డబ్బులు ఇవ్వను ఏం చేసుకుంటావో చేసుకోమంటు న్నాడని తనేకు వెంకటేశ్వరరెడ్డి నుండి రావల్సిన డబ్బులు ఇప్పించాలని విజయవాడకు చెందిని యక్కంటి కృష్ణారెడ్డి నేతలకు వివరించారు.ఇలా కేంద్ర కార్యాలయం అర్జీలు కుప్పలు కుప్పలుగా వస్తున్నాయని చెప్పారు.

## సీప్లేన్ విధాన ఏర్పాట్లను పరిశీలించిన.. జిల్లా కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్

**శ్రీశైలం, నవంబర్ 05ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని... ఇందులో భాగంగానే సీప్లేన్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వచ్చే అవకాశం ఉందని అందుకు తగ్గ ఏర్పాట్లను పరిశీలిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. మంగళవారం శ్రీశైలంలో స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తో పాటు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ లతో కలిసి సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు.
ఈ సందర్భంగా పాతాళ గంగ వద్ద బోటింగ్ పాయింట్ వద్ద జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మీడియా విలేకరులతో మాట్లాడుతూ విజయవాడ కృష్ణా నది పున్నమి ఘాట్ నుంచి విజయవాడ – శ్రీశైలం మధ్య సీప్లేన్ ప్రారంభానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టనున్నారన్నారు. విజయవాడలో ప్రారంభమైన సీప్లేన్ నల్లొండ టన్నెల్ వద్ద ల్యాండ్ అయి పాతాళ గంగ బోటింగ్ పాయింట్ వద్ద ప్లాస్టిక్ జెట్ కు చేరుకొని రోప్ వే ద్వారా శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దేవస్థానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి సందర్శిస్తారన్నారు. ఇందుకు సంబంధించి భద్రతా ఏర్పాట్లు, గ్రీన్ రూమ్, విఐపి ల సీటింగ్ అరేంజ్మెంట్ తదితర ఏర్పాట్లను పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.
దేవస్థాన పరిధిలో ముఖ్యమంత్రి ఏర్పాట్లపై కలెక్టర్, ఎస్పీలు దేవస్థాన ఈఓతో మాట్లాడి పలు ఆదేశాలు జారీ చేశారు. పాతాళ గంగ బోటింగ్ పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ జెట్ ను పరిశీలించారు. ల్యాడర్ కు డెకరేషన్ చేయాలన్నారు. రోప్ వే భవనం, క్యాబిన్, నడకదారుల్లో ముమ్మర పారిశుధ్య చర్యలు చేపట్టి పెయింటింగ్ వేసి ఆకర్షణీయమైన రీతిలో తీర్చిదిద్దాలన్నారు. ప్లాస్టిక్ జెట్ ఏర్పాటుతో పాటు ల్యాడర్ కు డెకరేషన్, రోప్ వే భవనం, క్యాబిన్, నడకదారుల్లో పారిశుధ్య చర్యలు చేపట్టి పెయింటింగ్ వేసి ఆకర్షణీయమైన రీతిలో తీర్చిదిద్దాలన్నారు.



## సిప్లేన్ పర్యాటక హబ్‌గా.. శ్రీశైలం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** 2024 సంవత్సరం ఎన్నికలో ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రాలను అభివృద్ధి చేయాలనే ఆశయంతో పర్యటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలనే విదంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. ఈ నేపధ్యంలోనే నల్లమలలో వెలసిన బ్రహ్మారాంభిక మల్లికార్జున స్వామి ఆశీస్సులకు వచ్చే భక్తులకు సిప్లేన్ సర్వీసు సేవలను అందించి ఈనెల 9న జాతికే అంఖితం చేయనున్నారు.

గత టిడిపి ప్రభుత్వంలో తిరుమల తిరుపతి తరహాలో శ్రీశైలాని రూ.300కోట్లతో ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరెడ్డి అభివృద్ధి... 2017, 2018 సంవత్సరంలో తిరుమల తిరుపతి తరహాలో శ్రీశైలాని పర్యటక హబ్‌గా ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం రూ.311కోట్ల రూపాయాలతో అభివృద్ధి పనులు చేపట్టి శ్రీశైలాన్ని కొత్త హంగులతో శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అభివృద్ధి చేశారు. మరోసారి సిప్లేన్ సర్వీసులను ప్రారంభించి శ్రీశైలం నియోజకవర్గంను పర్యటక కేంద్రం ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ఆశయంతో ప్రభుత్వం ఉరకలు వేస్తుంది. గత రెండు వారాల నుంచి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సిప్లేన్ ప్రారంబోత్సవ సందర్బంగా అధికారులతో బిజి, బిజిగా ఉంటున్నారు. మరోసారి శ్రీశైలం నియోజకర్గంను పర్యటక కేంద్రంగా చేపట్టే విదంగా టిడిపి ప్రభుత్వం కృషి చేయనుంది. శ్రీశైలంలో రింగు రోడ్డు, బటర్‌ప్లై విద్యుత్ దీపాలు, పర్యటకులకు విడిది గదులు, వివిద అభివృద్ధి పనులు చేపట్టి దేశంలోనే ఎంతో ప్రసిద్ధి గాంచిన శ్రీశైలంను తిరుమల తిరుపతి తరహాలో అభివృద్ధి చేయనున్నారు.

**సున్నిపెంట గ్రామ పంచాయతీని టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దుతాం...** ప్రముఖ ప్రసద్దిగాంచిన పుణ్యక్షేత్రాల తరహాలో ఒకవైపు ఆధ్యాత్మిక కార్యక్రమాలు, మరోవైపు టూరిజం కేంద్రంగా సున్నిపెంట గ్రామ పంచాయతీని అభివృద్ధి చేసే దిశగా శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి మరో ప్రణాళిక సిద్దం చేసిన్నట్లు తెలసింది. ప్రస్తుతం శ్రీశైల పుణ్యక్షేత్రానికి అధిక సంఖ్యలో వస్తున్న భక్తులకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తూ విమాన సర్వీసుల తరహాలో మరో సారి సిప్లేన్ సర్వీసులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. సున్నిపెంట గ్రామ పంచాయతీని మరో టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు టిడిపి ప్రభుత్వం సిద్దమవుతుంది.

సిప్లేన్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు ముమ్మరం.. నంద్యాల జిల్లా కలెక్టర్ రాజాకుమారి, జాయింట్ కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్ రాణా శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్ పర్యవేక్షణలో సిప్లేన్ ప్రారంబోత్సవానికి అధికార యంత్రాంగం ముమ్మరంగా ఏర్పాట్లను కొనసాగిస్తున్నారు. గత రెండు వారాల నుంచి పాతాళగంగా సమీపంలో టూరిజం బోటులో పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. శ్రీశైలం నియోజకవర్గాన్ని పర్యటక హబ్‌గా చేసే విదంగా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు. మరో మూడు రోజులో శ్రీశైలానికి సిప్లేన్ సర్వీసులను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంబిస్తున్నట్లు సమాచారం.

## ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

**- డీఎంహెచ్‌ఓకు విన్నవించిన సీఐటీయూ నాయకులు**



**ఆదోనిలీగల్, నవంబర్05, ప్రభాతవార్త;** ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ పట్టణ అధ్యక్షులు తిప్పన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశావర్కర్ల రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని పట్టణంలోని ఎన్‌జీవోస్ కార్యాలయం వద్ద డీఎంహెచ్‌ఓకు వినతి పత్రం అందజేశారు. అలాగే మండలంలోని పెద్దతుంబళం మెడికల్ ఆఫీసర్‌కు మండల నాయకులు తిక్కప్ప, ఆశావర్కర్లు, యూనియన్ మండల కార్యదర్శి రాజేశ్వరి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 09-02-2024 ప్రభుత్వం ఏపీ ఆశావర్కర్ల యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రతినిధి వర్గంలో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందాల జీవోలు, సర్క్యులర్స్ వెంటనే విడుదల చేయాలన్నారు. 9 నెలలు కావొస్తున్నా జీవోలు విడుదల కాకపోవడంతో ఆశావర్కర్లు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారన్నారు. ఈ మధ్యకాలంలో అనేకమంది ఆశావర్కర్లను రిటైర్‌మెంట్ చేశారన్నారు. 60 నుంచి 62 సంవత్సరాల దాకా వయస్సు పెంపుదల జీవో రాకపోవడంతో ఆశావర్కర్లు ఆందోళన చెందుతున్నారన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్ కూడా అందడం లేదన్నారు. అనేకమంది ఆశావర్కర్లు ఈ మధ్యకాలంలో మరణించడం జరిగిందన్నారు. వారికి బీమా సౌకర్యం కూడా వర్తించలేదన్నారు. ఫీల్డ్ వర్క్ సెంటర్ వర్క్ పనిచేయని సెల్‌ఫోన్‌తో మెజారిటీ ఆశావర్కర్లు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభ్వుం ఒప్పందాల జీవోలను వెంటనే అమలు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు నాగమ్మ, లత, త్రివేణి, గిరిజాభాయి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

**- టీడీపీ సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య**



**కౌతాళంరూరల్, నవంబర్05, ప్రభాతవార్త;** ప్రభుత్వం కల్పించే ఉపాధి పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రాలయం టీడీపీ సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య సూచించారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని గోతులదొడ్డి గ్రామంలో ఉపాధి హామీ పనులను ఆయన ప్రారంభించారు. వలసలు నివారించడానికి గ్రామంలో ఉపాధి కల్పిస్తూ ప్రజలకు అండగా ఉండేందుకు కూటమి ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకుంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవడం శుభపరిణామమన్నారు. ప్రతిఒక్కరికి ఉపాధి పనులు కల్పించి గిట్టుబాటు వేతనం అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ మౌనేష్, గ్రామ సర్పంచ్ లక్కే గోవిందు, సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, పట్టాభి, తెలుగు యువత శివ చూడి, మహంతేష్, రాఘవేంద్ర, మణికంఠ, దుబ్బ రామయ్య, వంకప్ప, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 104 సిబ్బంది డిమాండ్లను పరిష్కరించాలి

**హోళగుంద, నవంబర్5, ప్రభాతవార్త:**



104 సిబ్బందికి గత మూడు నెలలుగా జీతాలు ఇవ్వడంలేదని కుటుంబాలను పోషించడం చాలా కష్టంగా ఉందని వారు వాపోతున్నారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా కేవలం రూ.50వేలు ఖర్చుతో నిర్వహించే ప్రజాధనం వృథాకాకుండా చూడాలని, 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్లు మరియు డీఈవోకు జీవో నంబర్ 7ద్వారా వేతనాలు ఇవ్వాలని, అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూళ్లు చేసిన పీఎఫ్ చెల్లించాలని, 74మంది సీనియర్ డ్రైవర్లకు శ్లాబ్ అమలు చేయాలని అలాగే డీఎస్‌సీ ద్వారా నియమితులైన సీనియర్ డ్రైవర్లను కాంట్రాక్టులో పెట్టాలని, ఉద్యోగులకు ఇన్సురెన్స్ చేయించి ఉదో ్యగులకు యాజమాన్యం నుంచి రావాల్సిన బకాయిలు చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం చర ్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు న్యాయం చేస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం డాక్టర్ బింధుమాధవికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో 104 ఉద్యోగులు శంబులింగ, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా ఇన్‌చార్జి మంత్రిని కలిసిన వెంకటపతిరాజు

**- సాగునీటి సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతి**



**కౌతాళంరూరల్, నవంబర్05, ప్రభాతవార్త;**

కర్నూలు జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడుని మంగళవారం తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లూరి వెంకటపతిరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం కూటమి నాయకుల సమావేశంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి సమక్షంలో ఎల్‌ఎల్‌సీ కౌతాళం మేజర్ డిస్ట్రిబ్యూటరీ మరియు మండలంలోని వివిద గ్రామాల ఆయకట్టు రైతుల సాగునీటి సమస్య గురించి మంత్రికి విన్నవించినట్లు వెంకటపతిరాజు తెలిపారు. కౌతాళం గ్రామానికి సంబంధించి 7900 ఎరాలకు గానూ గత కొన్ని సంవత్సరాల నుంచి 1వ వంతు కూడా సాగునీరు అందడం లేదన్నారు. మేజర్ డిస్ట్రిబ్యూటరీ కాలువలో సాగుచేయు విస్తీర్ణం 3492 ఎకరాల ఆయకట్టు బూమి ఉందన్నారు. ఇందులో ప్రతి సంవత్సరం 20 శాతం మాత్రమే సాగునీరు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ 20 శాతంలో కూడా కొన్ని దశల్లో సరైన నీటి సరఫరా లేక రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు.. దీనికి ముఖ్య కారణం మా డిస్ట్రిబ్యూటరీ, కాలువ నిర్మాణం ప్రధాన కాలువ గరిష్ట నీటిమట్టం సరఫరాకు అనుగుణంగా నిర్మించడమైనదని, గత కొన్ని సంవత్సరాలుగా ప్రధాన కాలువలో కనిష్ట స్థాయిలో సరఫరా జరుగుతుందన్నారు. సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని కోరారు. స్పందించిన మంత్రి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## యుగంధరుడి రాజకీయం నియోజకవర్గానికి ఆదర్శం...!

**: శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆశీస్సులతో ముందడుగు**

**: ఎమ్మెల్యే కు వెన్నంటిగా ఉంటూ కీలకంగా వ్యవహరిస్తున్న యువనేత యుగంధర్ రెడ్డి**

**: ప్రజల మన్ననదులు పొందుతూ ప్రజాక్షేత్రంలో యువ రాజకీయం**

**ఆత్మకూరు నవంబర్ 05 ప్రభాతవార్త**



రాష్ట్ర రాజకీయాల్లో ప్రముఖమైన శ్రీశైల నియోజకవర్గంలో యుగంధరుడి రాజకీయం రాష్ట్రానికే ఆదర్శనీయపయంగా నిలిచిందని పేర్కొనవచ్చు. ఉన్నత విద్యావంతుడు విజనరీ లీడర్ యుగంధర్ రెడ్డి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో యుక్త వయసులో అంచలంచెలుగా ఎదుగుతూ ప్రజల మనలను పొందుతూ అనునిత్యం ప్రజా శ్రేయస్సు కొరకు కృషి చేస్తూ దూసుకెళ్తున్నారు. తెలుగుదేశం పార్టీలో యువతకు ఎంత ప్రాధాన్యత ఉందో శ్రీశైలం నియోజకవర్గం లో యుగంధర్ రెడ్డి పాత్ర అంతే కీలకం. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దివ్య ఆశీస్సులు ఆదేశాలతో ఆయన వెంటే ఉంటూ ఇచ్చిన మాట చెప్పిన పని తూచా తప్పకుండా పాటిస్తూ ప్రజలకు ప్రయోజనాలను చేకూరుస్తూ నియోజవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడు యువ నాయకుడు యుగంధర్ రెడ్డి. ఇంతటి శ్రామిక నేతకు రాష్ట్రస్థాయిలో ఉన్నత పదవులు అధిరోహించాలని ప్రజలు చర్చించుకుంటున్నారు. కష్టపడే వారికి తగిన గుర్తింపు ఇచ్చే ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి శ్రమజీవి యుగంధర్ రెడ్డికి శ్రీశైల దేవస్థానం చైర్మన్గా అవకాశం కల్పిస్తారని ఉమ్మడి కర్నూలు జిల్లా శ్రేణులు ముక్తకంఠంతో చర్చించుకుంటున్నారు. ఇలాంటి నాయకుడు తెలుగుదేశం పార్టీకి దొరకడం ఎంతో అదృష్టకరమని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు సీనియర్లు యుగంధర్ రెడ్డి అభిమానులు స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం శ్రీశైలం నియోజవర్గంలో కీలకమైన రాజకీయాలను తనదైన శైలిలో శాసిస్తు అందరివాడిగా నిలిచి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తూ అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతూ రాజకీయంగా ఉత్సాహంగా ముందుకు వెళుతూ దేశంలోనే శ్రీశైలం నియోజకవర్గం ఆదర్శప్రాయంగా నిలిచేందుకు కృషి చేస్తున్న యుగంధర్ రెడ్డి సేవలు యువతకు నియోజకవర్గ ప్రజలు అనుకుంటున్నారు. అభివృద్ధి సంక్షేమం ఆధ్యాత్మికత ఏకతాటిపై తెచ్చిన ఏకైక నాయకుడు యుగంధర్ రెడ్డి అని యువత పేర్కొంటున్నారు.

## పంటల భీమా ప్రిమియం రైతులు చెల్లించాలి



**కొత్తపల్లి, నవంబర్ 5, ప్రభతవార్త:** రబీ సీజన్ నందు వేసిన పంటలకు భీమా పరిహారం పొందాలంటే రైతులు భీమా ప్రిమియం చెల్లించాలని మండల వ్యవసాయ అధికారి కె మహేష్ రైతులకు సూచించారు. ఆయన మంగళవారం మండల కేంద్రం కొత్తపలి మరియు గువ్వలకుంట్ల గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు, అకాల వర్షాలు వర్షాభావ పరిహారం అందాలంటే భీమా ప్రిమియం రైతులు చెల్లించాలన్నారు. వ్యవసాయ రుణాలు పొందని రైతులు మరియు కౌలు రైతులు గ్రామ సచివాలయలు, ఉమ్మడి సేవా కేంద్రం ద్వారా పంట భీమాలో చెల్ల్లించవచ్చన్నారు. ఇప్పటికే బ్యాంకుల ద్వారా పంట రుణాలు తీసుకున్న రైతులకు భీమా ప్రిమియం బ్యాంకు మినహాయించు కుంటాయన్నారు. డిసెంబర్ 15వ తేది లోపు ప్రిమియం చెల్లించాలని ఆయన రైతులకు సూచించారు. అనంతరం రైతులతో ప్రస్తుత పంట స్థితిగతుల నుంచి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు జహిద్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## బ్లాక్ రైస్‌లో ప్రొటిన్ కంటెంట్ అధికంగా ఉంటుంది

**-ఏడిఎ రాజశేఖర్**



**నంద్యాల టెక్కె, నవంబర్ 5, ప్రభాతవార్త:** బ్లాక్ రైస్‌లో ప్రొటిన్ కంటెంట్ అధికంగా ఉంటుందని నంద్యాల వ్యవసాయ సహాయ సంచాలకు డి రాజశేఖర్ పేర్కొన్నారు. నంద్యాల మండలంలోని అయ్యలూరు, పెద్దకొట్టాల గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏడిఎ రాజశేఖర్ మాట్లాడుతూ అయ్యలూరు గ్రామంలో బ్లాక్ రైస్ వరి పంటను పరిశీలించడం జరిగిందని బ్లాక్ రైస్ చక్కెర వ్యాధిని అదుపులో ఉంచేందుకు తోడ్పడుతుందని తెలిపారు. అలాగే రైతులు అన్‌లైన్ మార్కెంటింగ్ ద్వారా వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించుకునే అవకాశం ఉందని తెలిపారు ఏవో ప్రసాద్‌రావు మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంట గింజకట్టె దశలో ఉందని ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితుల్లో వరిపంటకు అగ్గితెగులు, మరియు మానిపండు తెగులు ఆశించడం జరిగిందని తెలిపారు. అగ్గితెలుగు నివారణకు ట్రిసైక్లోజోల్ 0.6 గ్రాము ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. వ్యవసాయశాఖ ద్వారా రబీ పంట కాలంలో పంటల బీమా పథకం అమలు చేయడం జరుగుతుందని రైతులు తమ వాట ప్రిమియం డబ్బులు కట్టడానికి డిసెంబర్ 31 లోపు అవకాశం కల్పించినట్లు మిగతా పంటలకు డిసెంబరు 15లోగ చెల్లించేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఇతర వివరాలకు రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి తెలుసుకోవచ్చన్నారు. ఈకార్యక్రమంలో ఏఈఓ ముక్తార్ బాష, సిబ్బంది అనిల్, మాధురి, సర్పంచ్‌లు ఓబులేసు, వెంకటరాముడు, రైతులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ సేవలు క్రీడాకారులకు మరవలేనివి

**: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిలకు పాలాభిషేకం**

**: స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా ఆధ్వర్యంలో పెద్దఎత్తున్న ర్యాలీ**

**ఆత్మకూరు, నవంబర్05, ప్రభాతవార్త:**



రాష్ట్రంలో అర్హులైన క్రీడాకారులకు 3శాతం పెంచి జిఓ నెంబరు 74 ప్రకారం క్రీడాకారులకు అన్ని విదాలుగా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి రుణపడి ఉంటామని ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా పేర్కొన్నారు. మంగళ వారం పట్టణంలోని స్పోర్ట్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థుల చేత పెద్దఎత్తున్న ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా టిడిపి పట్టణ అధ్యక్షులు జెట్టి వేణుగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, స్పోర్ట్స్‌క్లబ్ కమిటి సభ్యులు ఆసిఫ్‌బేగ్, మోటర్ షఫివుల్లాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నియోజకవర్గ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిధులు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడాకారులకు అన్ని విదాలుగా సేవలు అందిస్తూ ముందుకు వెళ్తున్న స్పోర్ట్స్‌క్లబ్ సేవలు మరవలేనివి అన్నారు. ఎంతో మంది విద్యార్థులు చదువుతో పాటు క్రీడాలు నేర్చుకోని ప్రతిభ చూపించి అర్హత పత్రాలు పొందడం వలన వారికి భవిష్యత్‌లో ప్రభుత్వ ఉదో ్యగ నియామకాలలో ప్రభుత్వం కోట క్రింద 3శాతానికి అర్హులు అవుతారని గుర్తు చేశారు. అన్ని రకాల క్రీడాకారులకు ఉచితంగా శిక్షణ అందిస్తున్న స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నాను అభినందించారు. ఈ కార్యక్రమానికి వివిద ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల విద్యార్థులు సహకరించడంతో కార్యక్రమం విజయవంతం సందర్బంగా పాఠశాలల యాజమాన్యానికి స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్‌అసదుల్లా, దేవానంద్, రాంప్రసాద్‌రెడ్డి, అల్తాప్ బియాబాని, వివిద పాఠశాలల క్రీడా శిక్షకులు, తదితరులు పాల్గోన్నారు.

## ఆర్‌జీ ల్యాబ్ ఆధ్వర్యంలో 7న ఉచిత వైద్యశిబిరం

**ఆదోనిలీగల్, నవంబర్05, ప్రభాతవార్త;**

ఈనెల 7, 8వ తేదీల్లో పట్టణంలోని వైజిఆర్ సర్కిల్‌లో ఉన్న ఆర్‌జీ ల్యాబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆర్‌జీ ల్యాబ్ అధినేత జి.కాశీంస్వామి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ ల్యాబ్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా సేవాభావంతో ఈనెల 7, 8వ తేదీల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉచిత వైద్యశిబిరంలో చికిత్సలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు డాక్టర్ వీరేంద్రకుమార్ హాజరవుతున్నట్లు తెలిపారు. టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులతో పాటు ఇతరత్రా వ్యాధులు కూడా ఉచితంగా, ఓపీ లేకుండా ల్యాబ్ పరీక్షలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డాక్టర్‌ల సూచనల మేరకు చికిత్సలు అనంతరం ల్యాబ్ పరీక్షలు కూడా ఉచితంగా నిర్వహిస్తున్నట్లు కాశీంస్వామి తెలిపారు. పట్టణ ప్రజలే కాకుండా గ్రామీణ ప్రాంత ప్రజలు కూడా ఈ వైద్యశిబిరంలో పాల్గొని చికిత్సలు చేయించుకోవాలన్నారు. వారి ఆరోగ్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు.

## తాగునీరు కోసం నూతన పైప్‌లైన్ ఏర్పాటు

**- సర్పంచ్ కురువ చాముండేశ్వరి**



**హోళగుంద, నవంబర్5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో తాగునీరు సమస్య తలెత్తకుండా చూస్తానని సర్పంచ్ కురువ చాముండేశ్వరి అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ చాముండేశ్వరి, యువనేత ఎస్.కె.గిరి, దర్గప్పలు మాట్లాడుతూ గ్రామంలోని తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. తాగునీటి కోసం సమ్మతగేరి చెరువు నుంచి నాలుగు రోజులకు ఒకసారి తాగునీరు వస్తుందని కావునా ఈ సమస్యను పరిష్కరించే విధంగా నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేసి ప్రజలకు నీరు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపడతామని వారు పేర్కొన్నారు. దాని కోసం నూతన పైప్‌లైన్‌ను ఏర్పాటుచేసి గ్రామ ప్రజలకు సకాలంలో నీరు అందేలా చర్యలు చేపడతామని వారన్నారు.

## నేడు కొలనుభారతి క్షేత్రంలో..కార్తీక వనభోజనం

**: శ్రీ వాసవి నిత్యాన్నదాన కమిటి వారి సహకారంతో అన్నదానం**

**; అధిక సంఖ్యలో భక్తులు తరలిరాండి : మేడవరం అనీల కుమార్ శర్మ**

**ఆత్మకూరు, నవంబర్05, ప్రభాతవార్త:**



చదువుల తల్లి సరస్వతిదేవి ఆలయంలో నేడు కొలనుభారతి క్షేత్రంలో కార్తీక వన బోజనం కార్యక్రమానికి శ్రీవాసవి అన్నదాన కమిటి వారి సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందని ఆత్మకూరు పట్టణానికి చెందిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయ పూజరి మేడవరం అనీల కుమార్ శర్మ, మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అష్టలక్ష్మిల పూజ, సామూహిక సత్యనారాయణ వ్రతం, సరస్వతి ఆలయంలో వెలసిన అమ్మవారి ఆశీస్సులతో కార్తీకమాస శుక్ల పంచమి మూల నక్షత్ర సందర్బంగా కార్తీక వన బోజన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు భక్తాదులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకోవాలని అన్నారు. కలశస్తాపన, గణపతి పూజా, అష్టలక్ష్ములపూజ, కుంకుమార్చాన, ఉసిరిచెట్టు పూజా, శ్రీరమా సహేత సత్యనారాయణ స్వామి వారి వ్రతము, నవవిదాభిషేకము, నవగ్రహ పూజ, అష్టదిక్పాలక పూజా, పంచలోకపాలక పూజా, పూష్పాపూజ, కుంకుమార్చాన పూజలు నిర్వహిస్తామని అన్నారు. ఈ పూజలు నిర్వహించుకునే భక్తాదులు తమ వెంట చెంబు, స్వామి అమ్మవార్ల ప్రతిమ, రూ.5బ్లిలలు రెండు, పంచపాత్ర అచమనముసెట్టు, ప్రతి ఒక్కరు సంప్రదాయదస్తులు ధరించాలన్నారు. పూజ కార్యక్రమంలో పాల్గొనేవారు ముందస్తుగా తమ పేరులను పాతబసా ్టండ్‌లో వెలసిన జై శ్రీరామ్, జై హనుమాన్ వేదపండితులు అనీల్ కుమార్ శర్మ తెలియజేశారు.

## సొంత గ్రామాల్లోనే ఉపాధి కల్పిస్తాం



**మంత్రాలయం, నవంబర్ 5, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలో ఉన్న గ్రామాల ప్రజలకు వారివారి సొంత గ్రామాల్లోనే ఉపాధి పనులు కల్పిస్తామని ఎవరుకూడా వలసలు వెల్లవద్దని ఏపిఓ తిమ్మారెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో గ్రామ ప్రజలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు వారి గ్రామాలను వదిలి పిల్లలతోపాటు సుదూర ప్రాంతాలకు వలసలు వెలుతున్నట్లు తమదృష్టికి వచ్చిందన్నారు.వలసలు వెళితే మీతోపాటు మీ పిల్లల భవిష్యత్ నాశనం అవుతుందన్నారు.మీ పిల్లలను చదివించాలి ్సన బాధ్యత తల్లిదండ్రులపై ఉ ందన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారం ఉపాధి పనులు చేస్తే గ్రామంలోనే సుమారు రూ.300 కూలీ వస్తుందన్నారు.కావున ఎవరుకూడా వలసలు వెళ్ళకూడదని సెలవిచ్చారు.ఈ కార్యక్రమంలో ఈసి(ఇంజనీరింగ్‌కన ్సల్టెంట్ శ్రీనివాసులు,టిఏలు ఎఫ్‌ఏలు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లపై పోలీసులు దాడి



**పెద్దకడుబూరు, నవంబరు 5, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రంగాపురం గ్రామ శివారులో ఉన్న కొండ ప్రాంతంలో పేకాట ఆడుతున్న 11మంది పేకాట రాయుళ్లపై ఎస్ఐ నిరంజన్‌రెడ్డి సిబ్బందితో కలిసి దాడి చేసి ఇద్దరిని పట్టుకోగ మిగతావారు పారిపోయినట్లు ఎస్ఐ నిరంజన్‌రెడ్డి మంగళవారం విలేకర్లకు తెలిపారు. గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు పేకాట ఆడుతున్న వారిపై దాడులు చేసి వారి వద్ద నుండి రూ.20,200లు నగదు,52పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నామని పారిపోయిన వారిని కూడా త్వరలో పట్టుకుంటామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కొనసాగుతున్న టిడిపి సభ్యత్వ నమోదు

**తుగ్గలి, నవంబరు 5, ప్రభాతవార్త**



మండలంలో టిడిపి సభ్యత్వ నమోదు కొనసాగుతుంది. మంగళవారం జొన్నగిరి గ్రామంలో పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ ఆదేశాల మేరకు టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు, జొన్నగిరి గ్రామ సర్పంచ్ ఓబులేసు,మాజీ ఎంపిపి గురుస్వామి,టిడిపి సీనియర్ నాయకుడు బాలన్న,మిద్దె రవి,లక్ష్మణస్వామిల ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు మాట్లాడుతూ రూ.100ల సభ్యత్వంతో రూ.5లక్షల మేర భీమా సౌకర్యం కల్పించేలా సభ్యత్వ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. అంతేకాక రూ.1లక్షతో శాశ్వత సభ్యత్వం పొందేలా కొత్త విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. పార్టీ కార్యకర్తలకు లబ్ది చేకూరేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణాళికను సిద్ధం చేయడం జరిగిందన్నారు. కావున ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదును తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జయరాముడు,కావలి అంజి,జై చంద్ర,తుగ్గలి మాజీ ఎంపిటిసి వల్లె వెంకటేష్,కృష్ణయ్య,రాతన మై రాముడుతో పాటు మరింతమంది టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**తుగ్గలి, నవంబరు 5, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశావర్కర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు గోపాల్,సిఐటియు మండల అధ్యక్షుడు రంగస్వామి, సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు డిమాండ్ చేశారు. మంగళవారం తుగ్గలి,పగడిరాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద ఆశావర్కర్లు సిఐటియు నాయకుల మద్దతుతో ధర్నాను నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాకమునుపు ఆశాలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆశాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజా సంఘాలతో కలిసి పెద్దఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు డిమాండ్లతో కూడిన వినతిని అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు త్రివేణి,రంగమ్మ, షకీనాబి, నాగమణి,లావణ్యతో పాటు మరింతమంది ఆశాలు పాల్గొన్నారు.

## జాతీయ విద్యాదినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు

**నంద్యాల టెక్కె, నవంబర్ 5, ప్రభాతవార్త:** జాతీయ విద్యాదినోత ్సవం పురస్కరించుకొని ఈనెల 9న వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ సమన్వకర్తలు డా.రవికృష్ణ, డా.మధుసూధన్‌రావులు తెలిపారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి విద్యాశాఖమంత్రి భారత రత్న మౌలాన అబుల్ కలాం అజాద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నంద్యాల ఐఎంఏ, లయన్స్‌క్లబ్ సంయుక్తంగా 9వ తేది శనివారం ఉదయం 10 గంటలకు రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు తెలుగు, ఆంగ్ల భాషల్లో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున ్నట్లు తెలిపారు. మౌలాన అబుల్ కలాం అజాద్ జీవితం-సందేశం అన్న అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈపోటీల్లో పాల్గొనేవారు ఈనెల 7వ తేది సాయంత్రం 6 గంటలలోపు తమ పేరు నమోదు చేసుకోవాలని ఇతర వివరాలకు 9866367560 సంప్రదించాలని తెలిపారు. వ్యాసరచన పోటీలు తెలుగు, ఆంగ్ల భాషల్లో వేర్వురుగా నిర్వహించడం జరుగుతుందని గెలుపొందిన వారికి ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు స్పెషల్ జ్యూరీ అవార్డు అందించడం జరుగుతుందన్నారు. 11వ తేది అబుల్ కలాం జయంతి రోజు నంద్యాల పట్టణంలోని రోటరీ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో నిర్వహించే కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేస్తారని వారు తెలిపారు. ఇందుకు ఐఎంఏ కార్యదర్శి డా.ఫనిల్‌కుమార్, కోశాధికారి డా.సరేంద్రనాథ్‌రెడ్డి, లయన్స్ అధ్యక్ష కార్యదరు ్శలు నిజాముద్దిన్, శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ళ నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినట్లు వారు తెలిపారు.

## వైసిపి పార్టీని వీడిన మాజీ సర్పంచ్ ప్రతాప్



**మద్దికెర, నవంబరు 5, ప్రభాతవార్త :** నమ్మకమే పెట్టుబడిగా పదవులు ఆశించక ుండ పార్టీ కోసం పనిచేసిన గ్రామస్థాయి ప్రజాప్రతినిధులను వైసిపి పార్టీ దూరం చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని బసినేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ప్రతాప్,సచివాలయ కన్వినర్,మాజీ విద్యాక మిటీ చైర్మన్ జ్యోతమ్మ,వైసిపి నాయకులు, నీటిసంఘం మాజీ ఉపాధ్యక్షులు ఏసేపు,విజయ్‌కుమార్,పార్వతి తదితరులు వైసిపి పార్టీకి రాజీనామా చేసి వీడినట్లు వారు తెలిపారు. మరో నాలుగురోజుల్లో మరో 10కుటుంబాలు కూడా మూకుమ్మడిగా వైసిపి పార్టీకి రాజీనామా చేస్తారని త్వరలో ఏ పార్టీలోకి చేరుతామనేదానిపై భవిష్యత్తు కార్యచరణ రూపొందించుకుంటామని వారు తెలిపారు.

## ఒప్పంద జీవోలను వెంటనే విడుదల చేయాలి

**- ఆశావర్కర్ యూనిట్, సీఐటీయు డిమాండ్**

**హోళగుంద, నవంబర్5, ప్రభాతవార్త:** ఆశావర్కర్ల సమస ్యల పై కుటుంబ సంక్షేమ అధికారులు, నాయకులతో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందాల జీవోలను వెంటనే విడుదల చేయాలని ఆశావర్కర్ల యూనియన్, సీఐటీయు అనుబంధం హోళగుంద మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఆశా డే సందర్భంగా హోళగుంద వైద్యాధికారి న్యూటన్, వైద్యురాలు బింధుమాధవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయు మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్న ఇంతవరకు ఒప్పంద జీవోల సరు ్యలర్లు విడుదల చేయకపోవడంతో ఆశావర్కర్లు ఆందోళనకు గురవుతున్నరన్నారు. ఇప్పటికి చాలా మంది ఆశావర్కర్లు రిటైర్మెంట్ చేశారని, 60 నుండి 62సంవత్సరాల పెంపుదల జీవో రాకపోవడంతో ఆశావర్కర్లు ఆందోళనకు గురవుతున్నరన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యం కూడా అందలేదని ఆశా వర్కర్లు ఈ కాలంలో చాలా మంది మరణించడం జరిగిందని, మరణించిన వారికి కనీసం బీమా సౌకర్యం కూడా అందలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఒప్పంద జీవోలను వెంటనే విడుదల చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఆశావర్కర్లు, 109సిబ్బంది శంభులింగ, మహబూబ్ బాషాలు పాల్గొన్నారు.

# టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో గోసంరక్షణకు బీసీ ఇందిరారెడ్డి విరాళం అందజేత

## - రూ.25,121ల విరాళాన్ని అందజేసిన ఆయిల్ రమణ



**బనగానపల్లెరూరల్, నవంబర్5, ప్రభాతవార్త:** టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన ది రిటైల్ మండి మర్చంట్ అసోసియేషన్ సభ్యుడు ఆయిల్ రమణ గోసంరక్షణ కొరకు తమ వంతుగా రూ.25,121ల నగదును విరాళంగా మంగళవారం రా ష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్ బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డికి వారి స్వగృహంలో అందజేశారు. ఈ మేరకు బీసీ ఇందిరారెడ్డి ఇటీవలే పట్టణంలో పర్యావరణ సంరక్షణ కొరకు శ్రీకారం చుట్టారు. అదే విధంగా పచ్చదనం, పరిశుభ్రత, ప్లాస్టిక్ వస్తువుల నియంత్రణ, గోసంరక్షణ వంటి కార్యక్రమాల పై పట్టణ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ గోసంరక్షణకు తమ వంతు విరాళం అందజేయాలని తలచి ఆయిల్ రమణ ముందుకు రావడం చాలా అభినందనీయమన్నారు. అనంతరం ఆ నగదును బీసీ ఇందిరారెడ్డి గోశాల యజమానులకు ఇచ్చి గోవులకు వినియోగించాలని సూచించారు. తదనంతరం టంగుటూరి శీనయ్య మాట్లాడుతూ ఇటీవలే బీసీ ఇందిరారెడ్డి నిర్వహిస్తున్న పలు కార్యక్రమాల పట్ల ఆకర్షితులై ఆయిల్ రమణ విరాళం అందజేయడం ఎంతో ఆనందించదగ్గ విషయమని అలాగే ముందుముందు పట్టణంలోని పలువురు గోసంరక్షణకు తోడ్పాటునందించాలని టంగుటూరి శీనయ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జి.సూర్య నాగరాజు, లాయర్ నాగేంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ అండర్-19 ఉషూ పోటీల్లో పతకాలు సాధించిన జిల్లా క్రీడాకారులు



**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 5, ప్రభతవార్తః** ఉమ్మడి కర్నూలు జిల్లా క్రీడామణులు ఈనెల 3, 4 తేదిల్లో శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ అండర్-19 ఉషూ పోటీల్లో పతకాలు సాధించినందుకు మంగళారం అభినందన సభ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్‌జిఎఫ్ అండర్-19 కార్యదర్శి సి హర్షవర్థన్ మాట్లాడుతూ చిన్నారులు మంచిప్రతిభ ప్రదర్శించి మన జిల్లాకు 8 పతకాలు సాధించారని అనంతరం క్రీడా మణులకు అభినందనలు తెలియజేశారు. పతకాలు సాధించిన విద్యార్థినీలు గోల్డ్‌మెడల్ సాధించిన ఎస్ జయ కుమారి, జి అశ్విత, హెచ్ శిరిష, సిల్వర్ మెడల్, కె శివలక్ష్మి, జి మధు, మేఘన, యు పుష్పావతి, ఎస్ గౌరమ్మ, ఎస్ కీర్తన సాధించారు. ఈకార్యక్రమానికి జిల్లా ఉషూ సంఘం కార్యదర్శి టి శ్రీనివాసులు, మేనేజర్‌గా జి లక్ష్మీ నరసమ్మ, కేజీబివి పిఈటి ఎం నాగసులోచన, ఏ మాధవ లక్ష్మి, వెంకటలక్ష్మీలు పాల్గొన్నారు.

# పంటలపై వచ్చు తెగుళ్ళపై అవగాహన



**చాగలమర్రి, నవంబర్ 5, ప్రభాతవార్త:** పంటలపై వస్తున్న పలు రకాల తెగుళ్ళపై మండల వ్యవసాశాఖ అధికారి రంగనేతాజి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం మండల పరిధిలోని పెద్దవంగలి, చిన్నవంగలి గ్రామాలలో పొలం పిలుస్తొంది కార్యక్రమం జరిగింది. ఈ సంధర్భంగా ఏఓ మాట్లాడుతు ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వివిధ పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. గత వర్షాలకు మినుము పంట పొడువుగా పెరిగి పూత తక్కువగా ఉండడం గమనించడం జరిగిందని వీటికి ప్లానోఫిక్స్ మందు పిచికారి చేసుకోవడం వలన పూత అధికంగా రావడం జరుగుతుందన్నారు. అదే విధంగా శనగ పంటలో ట్రైకోడర్మ విరిడితో విత్తన శవుద్ధి చేసుకోవడం వలన చేరుకుళ్ళు మొదలు కుళ్ళు వంటి తెగుళ్ళను నివారించవచ్చు అని ఏఓ తెలిపారు. పశు వైధ్యాధిఇకారిఇణి దీపకుమారి మాట్లాడుతు పశవుభీమా, నట్టల మందుమరిఇయు టీకాల గురించి వవివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# అహోబిలం నుండి విలనంబు బాణాలు బహుకరణ



**బనగానపల్లెరూరల్, నవంబర్5, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ శివార్లలో గల రవ్వలకొండ పై వెలసిన శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహస్వామి ఆలయానికి అహోబిలం నుండి ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ మల్లె వీరచంద్ర తన సొంత ఖర్చులతో అమ్మవారికి విలనంబు, బాణాలను ఆలయ వ్యవస్థాపకులు, ప్రధాన అర్చకులు బాలిశెట్టి పావన నరసింహామూర్తి ఆధ్వర్యంలో బహుకరించారు. ఈ సందర్భంగా బాలిశెట్టి పావన నరసింహామూర్తి మాట్లాడుతూ అమ్మవారు చెంచువారికి ఆడబిడ్డ కావడంతో సాంప్రదాయం ప్రకారం విలనంబు, బాణాలను వీరచంద్ర సమర్పించినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అహోబిలం మురళీ కుమార్, బెడదల రామచంద్రారెడ్డి, కనిగిరి ధనుంజయరెడ్డి, యాగంటిపల్లె దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# రబీలో గ్రామ, మండల యూనిట్‌గా భీమా చెల్లిస్తుంది

**కోవెలకుంట్ల, నవంబరు 5, ప్రభాతవార్త**





రైతులు భీమా చెల్లించే వాటికి గ్రమ, మండలం యూనిట్‌గా తీసుకోవడము జరుగుతుందిన ఎఓ నిరంజన్ చెప్పారు. మంగళవారము మండల పరదిలోని వెలగటూరు, బిజినవేములు గ్రామల్లో పొలం బడి కార్యక్రమము నిర్వహించారు. ఇందులో రబీలో సాగు చేసే పంటలు గ్రామ యూనిట్ శనగ వరి, జొన్నమినుము, పంటలను మండలం యూనిట్‌గా వేరుశనగ, ఉల్లీ పంటలుఎ జిల్లా యూనిట్‌గనుప్రభుత్వం ప్రకటించిందని ఎఓ చెప్పారు. ఈ పంటలకు సంబందించి రబీ పంటల భీమా ప్రీమియం రైతులు స్వచ్ఛందముగా గ్రమ సచివాలయాల యందుఎ చెల్లిచి రశీదు పొంది సంబందిత క్రాప్‌ను ఈ పంటలో నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే శనగ పంటలో పురుగులమందులతోపాటు తప్పనిసరిగా తెలుగు మందులైన సాఫ్ సొందరు హెక్సా కో.ఒల లేదా ప్రొపి కొనజోల్ వాటిని కలిపి పిచికారి చేసుకోవడము వలర పురుగులతో పాటు తెగులు ఉధృతిని తగ్గించుకొన వచ్చునిన చెప్పారు. ఈ కార్యక్రమంలో వెలగటూరు తెలుగు దేశం నాయకుడు దనుంజయముడు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలి



**నందికొట్కూరు, నవంబర్ 5, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఫీజు రియంబర్స్ మెంట్స్ ను తక్షణమే విడుదల చేయాలని పిడియస్‌యు సంఘం డివిజన్ అధ్యక్షుడు మహాబూబ్, సహాయ కార్యదర్శి జగదీష్ డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా రూ.3423 కోట్లు ఫీ.జు రియంబర్స్ మెంట్ బకాయిలు ఉన్నాయని వాటిఇని ప్రభుత్వం వెంటనే విడుదల చేసి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు విద్యకు దూరం కాకుండా చూడాలని, విద్యా సంస్థల అధినేతలు సర్టిఫికెట్స్ ఇవ్వడానికి ఫీజులు కట్టాలని ఒత్తిడి తెస్తున్నారని వారు తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తామని పాదయాత్ర సమయంలో మాటిచ్చిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ రోజు వరకు దానిని అమలు చేయలేదని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైన స్పంధించి వెంటనే ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని లేని పక్షంలో ఆంధోళనలు చేపడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు విష్ణుసాగర్, విజయ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం స్వాధీనం



**మాధవరం(మంత్రాలయం), నవంబర్ 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు మాధవరం ఎస్ఐ విజయ్ కుమార్ మంగళవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు కర్ణాటకలోని గిల్లేస్గూర్ గ్రామానికి చెందిన ఈడిగ నాగేష్ అనేవ్యక్తి స్కూటర్‌పై కర్ణాటక మద్యం తరలిస్తున్నట్లు రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడిచేసి గ్రామంలోని బసన్నకట్టవద్ద పట్టుకున్నట్లు తెలిపారు. ఈ వ్యక్తివద్దనుండి మూడు బాకు స్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. నిందితునిపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించామన్నారు. స్కూటర్‌ను సీజ్ చేశామన్నారు. వీరివెంట సిబ్బంది వీరేష్, వీరాంజి తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర స్థాయికి ఎంపిక



**చాగలమర్రి, నవంబర్ 5, ప్రభాతవార్త:** స్తానిక జిల్ల పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎం.షాహీద్ అనే విద్యార్థి రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ వాలీబాల్ పోటీలకు ఎంపిక అయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోటయ్య తెలిపారు. ఈ విద్యార్థి గత నెల 18వ తేదీన కర్నూలు అవుట్డోర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీలలో ప్రతిభ కనపరిచి అండర్ 14 స్కూల్ గేమ్స్ వాలీబాల్ పోటీలకు జిల్లా జట్టు తరుపున ఎంపిక అయ్యాడని ఫిజికల్ డైరెక్టర్ దాదాపీర్ తెలిపారు. విద్యార్థి ఈ నెల 9 వ తేదీ నుంచి 11 వవ తేదీ వరకు విజయనగరం జిల్లా భోగాపురంలో జరిగే టటువంటి రాష్ట్రాయి స్కూల్ గేమ్స్ వాలీబాల్ పోటీలలో నంద్యాల జిల్లా జట్టుకు ప్రానిథ్యం వహిస్తాడని ఆయన తెలిపారు. మంగళవారం జరిగిన అభినంధన సభలో ఐడికే శాస్త్రి సీనియర్ ఉపాధ్యాయులు మమాబూబ్‌బాషా, రవీంద్రారెడ్డి, మహబూబ్‌బాష, పిఈటి భారతీ అభినంధించారు.

# వ్యవస్థలను కదిలించే శక్తి మీడియాకు ఉంది..!

## - చిప్పగిరిలో ఏపిడబ్ల్యుజేఎఫ్ 17వ ఆవిర్భావ దినోత్సవం

**చిప్పగిరి, నవంబరు 5, ప్రభాతవార్త**

సమాజంలో అవినీతిలో కూరుకుపోయి ఉన్న వ్యవస్థలను కదిలించే శక్తి మీడియాకు ఉందని చిప్పగిరి ఎంపిపి జూటూరు హేమలత భర్త, వైసిపి మండల కన్వినర్ దేగులపాడు జూటూరు మారయ్య పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన చిప్పగిరిలో ఏపిడబ్ల్యుజేఎఫ్ 17వ ఆవిర్భావ దినోత్సవం చిప్పగిరి మండల ఏపిడబ్ల్యుజేఎఫ్ అధ్యక్షుడు యూసుఫ్ ఆధ్వర్యంలో మండలంలోని పాత్రికేయులందరితో కలిసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు చిప్పగిరి మండల కన్వినర్ దేగులపాడు జూటూరు మారయ్యతో పాటు అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు మేకల దామోదర్, గుమ్మనూరు జయన్న, మండల కార్యాలయ సిబ్బందితో పాటు ఏపియుడబ్ల్యుజేఎఫ్ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షుడు చిప్పగిరి గోవిందరాజులు, ఆలూరు తాలుక అధ్యక్షుడు కృష్ణ, నేమకల్లు రవి, నాగరాజు తదితర పాత్రికేయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా హక్కుల సభను జయప్రదం చేయండి



**కర్నూలు విద్య, నవంబర్ 5, ప్రభాతవార్తః** మతతత్వ రాజకీయాలు చేస్తున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని నిలదీయండి, గత ఎన్నికల్లో ఎన్డియే కూటమి ఇచ్చిన హామిలను అమలుచేయాలని డిమాండ్ చేస్తు 2024 డిసెంబర్ 4న సిపిఐ (యంఎల్)లిబరేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో జరుగు ప్రజా హక్కుల సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా నగరంలోని సంక్షేమ భవన్ ఆవరణలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. సమావేశంలో పార్టీ కమిటీ సభ్యులు ఏ నాగరాజు, జిల్లా కన్వీనర్ మునిస్వామి, జిల్లా నాయకులు రవిరాజులు మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డియే నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కనపెట్టి మతతత్వ రాజకీయాలను కొనసాగిస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రాధాన్యత పేరుతో ఆర్ఎస్ఎస్ సభ్యుల్ని కీలకమైన ఉన్నత పదవుల్లో నియమింపజేయడానికి ప్రయత్నిస్తుందని దుయ్యపట్టారు. రాష్ట్రంలో నిత్యావసర వస్తువులతో పాటు నిర్మాణ రంగ మెటీరియల్ కూడ విఫరీతంగా పెరిగిపోవడంతో సామాన్యులు సొంతింటిని నిరి ్మంచుకునే స్థాయిలో లేరని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామి ప్రకారం అర్హులైన పేదలకు ఇళ్ళస్థలాలు కేటాయించి ప్రభుత్వమే ఇళ్ల నిర్మించి ఇవ్వాలన్నారు. అర్హులైన వారికి రేషన్‌కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని 18 సంవత ్సరాలు దాటిన ప్రతి మహిళకు రూ.1500లు ఇవ్వాలని, గ్యాస్ ఏజెన్సీ గోడౌన్ల వద్ద డబ్బులుచెల్లించకుండానే ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పంపిణి చేయాలన్నారు. అనంతరం ప్రజాహక్కుల సభ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈకార్య క్రమంలో పార్టీ నాయకులు ఎస్ నాగార్జున, రంగస్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ రంగనాథస్వామి హుండీ లెక్కింపు

**మద్దికెర, నవంబరు 5, ప్రభాతవార్త**



మండల పరిధిలోని పెరవలి గ్రామంలో కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా వెలుగొందుతున్న శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో శాశ్వత హుండీ లెక్కింప చేపట్టారు. హుండీని 7నెలల8రోజులకు లెక్కించగా రూ.10,62,160లు వచ్చినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. హుండీ లెక్కింపు ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఆర్ వీరయ్య, పర్యవేక్షణ అధికారి వెంకటేశ్వర్లు, ఆలయ ముఖ్య అర్చకులు కె రంగస్వామి, దేవస్థాన సిబ్బంది మరియు గ్రామప్రజలు, సేవాసమితి వారి ఆద్వర్యంలో హుండీని లెక్కింపు జరిగింది.


# విద్యా ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి



**కర్నూలు విద్య, నవంబర్ 5, ప్రభతవార్తః** కర్నూలు జిల్లా సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశానికి హాజరు కాబోతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణని ఎస్టీయు జిల్లా నాయకత్వం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి రాష్ట్రంలో విద్యా ఉపాధ్యాయ రంగ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవచూపాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి, రాష్ట్ర పూర్వపు కార్యదర్శి హెచ్ తిమ్మన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి నాగరాజు, బి నాగరాజు, బి సుంకన ్న, ఆర్థిక కార్యదర్శి ఐ రాంమోహన్‌రెడ్డి, సీనియర్ నాయకులు సి రమేష్ పాల్గొని మాట్లాడుతూ గతప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ రంగ సమస్యలను పరిష్కరించలేదని నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం కూడి నిర్లక్ష్యంగా దోరణిని ప్రదర్శిస్తుందని తెలిపారు. ప్రాధమిక విద్యను నిర్వీర్యం చేసే జీవో 117ను రద్దుచేసి ఉన్నత పాఠశాలల్లో ఆంగ్లమాద్యమంతో పాటు తెలుగు, ఉర్దు, కన్నడ మాధ్యమాలను కొనసాగించాలని సిపిఎస్, జిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని 22 వేల కోట్లు రూపాయల బకాయిలను వెంటనే మంజూరు చేయాలని 2002, 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని మున్సిపల్ ఉపాధ్యాయులకు జిపిఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలని ఎంఈఓ1, ఎంఈఓ-2లకు సమాన అధికారులు కల్పించాలని డిమాండ్ చేస్తు తదితర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేయాలని వారిని కోరారు.

# రవ్వలకొండ క్షేత్రంలో అయ్యప్పస్వాములకు అన్నదాన వితరణ

## - అన్నదాన వితరణ సేవలో పాల్గొన్న ట్రస్ట్ చైర్మన్ కాటసాని రమాకాంత్‌రెడ్డి



**బనగానపల్లెరూరల్, నవంబర్5, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ శివార్లలో గల రవ్వలకొండ పై వెలసిన శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం నందు గల సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన వితరణ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి నితా ్యన్నదాన సేవా సత్రంలో నిర్వహిస్తున్నారు. ఈ మేరకు సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు రవ్వలకొండను దర్శించుకుని అక్కడ ఉన్న నిత్యాన్నదాన సత్రంలో అన్నప్రసాదాలను స్వీకరిస్తుంటారు. మంగళవారం ట్రస్ట్ చైర్మన్, గుండ్లశింగవరం సర్పంచ్ కాటసాని రమాకాంత్‌రెడ్డి నేతృత్వంలో అయ్యప్పస్వామి మాలాధారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని అయ్యప్పమాలాధారులు పెద్దఎత్తున పాల్గొని భిక్షను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వర్మఫోటోస్టూడియో నాగరాజువర్మ, రాయల్ కూల్‌డ్రింక్స్ సుబ్బరాయుడు, ఎస్‌వి చైతన్య స్కూల్ వెంకటేశ్వర్లు, వెంకటరామిరెడ్డి, రాజారెడ్డి, సందీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలపై మంత్రివర్గంలో చర్చించాలి

**కర్నూలు విద్య, నవంబర్ 5, ప్రభాతవార్తః**

పెండింగ్‌లో వున్న విద్యాదీవెన, వసతిదీవెన బకాయిలు విడుదల చేయాలని విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఛలో కలెక్టరేట్ నిర్వహించారు. కొద్దిసేపు విద్యార్థి సంఘం నాయకులు, పోలీసుల మధ్య ఉద్రిక్తత చోటుచేసుకోవడం జరిగింది. అనంతరం డిఆర్వో బయటకు రావడంతో సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈసందర ్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లా మాట్లాడుతూ టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత విద్యారంగంలో వున్న సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని యువగళం పాదయాత్రలో నారా లోకేష్ హామి ఇచ్చారని అధికారంలోకి వచ్చి ఐదు నెలలు అయినా పెండింగ్‌లో ఉన్న రూ.3,480 కోట్ల విద్యాదివేన, వసతి దీవెన బకాయిలు విడుదల చేయలేదన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నభోజన పథకం అమలుచేస్తామని హామి ఇచ్చారని ఇంతవరకు అమలు చేయలేదన్నారు. తల్లికి వందనం కింద ఇస్తామన్న రూ.15 వేలు వెంటనే విడుదల చేయాలని, డిగ్రీలో మేజర్, మైనర్ విధానాన్ని రద్దుచేయాలని, ఉన్నత విద్యను దూరంచేసే జీవో నం.77 రద్దుచేసి పీజీ చదివి విద్యార్థులందరికి ఫీజు రీయింబర్స్ మెంట్ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. స్పందించిన డిఆర్వో నారాయణమ్మ స్థానిక సమస్యలు పరిష్కరిస్తామని మిగిలిన సమస్యలు ప్రభుత్వానికి లేఖ రాస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి సాయి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను, రవి, సహాయకార్యదర్శులు విజయ్, జిల్లా నాయకులు అమర్, మల్లేష్, అబ్బు, గౌస్, అంజి తదితరులు పాల్గొన్నారు.



# పకడ్బందిగా కుటుంబసర్వే నిర్వహించాలి

## - ఎంపిడిఓ సుమిత్రమ్మ



**పగిడ్యాల, నవంబరు 5, ప్రభాతవార్త :** కుటుంబ సర్వేను పకడ్బందిగా నిర్వహించాలనీ సిబ ్బందికి మండల అభివృద్ధిఅధికారి శ్రీమతి సుమిత్రమ్మ అన్నారు. మండల కేంద్రమైన పగిడ్యాలలోని చెంచుకాలనీలో మంగళవారం నిర్వహిస్తున్న కుటుంబసర్వే తీరును ఎంపిడిఓ పరిశీలించారు. ఈ సందర్భగా ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ మాట్లాడుతూ తప్పిదాలకు తావులేకుండా కుటుంబ సర్వేనిర్వహించాలన్నారు. కుటుంబసర్వేపై సిబ్బందికి తగిన సూచనలు చేశారు. అనంతరం ఆర్‌బికే కేంద్రం -2ను ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ సందర్శించారు. ఈ కార్యక్రమంలో పగిడ్యాల పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కంది సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



**వెలుగోడు, నవంబర్ 5, ప్రభతవార్తః** వెలుగోడు మండల అబ్దులాపురం గ్రామంలో ఏవో పవన్ కుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. అబ్దులాపురంలో సాగుచేసిన కందిపంటను ఏవో పరిశీలించి కంది సాగులో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపడితే సరైన అధిక మరియు నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని ఏవో తెలిపారు. పైరు ఆశించే పురుగులు, తెగుళ్ళను సరైన సమయంలో గుర్తించి వాటికి నివారణ చర్యలు తీసుకోవాలి. పూత దశలో ఉన్న కంది చేలకు తెగుళ్ల సోకే ప్రమాదం ఉందని రైతులు అప్రమత్తంతో నష్టాన్ని నివారించుకోవచ్చని క్రిమి సంహారక మందులు మోతాదుకు తగ్గట్టు వాడితే అధిక దిగుబడులు సాధించవచ ్చన్నారు. కందిపంటలో పూత దశ కీలకమైందన్నారు. ఈసమయంలో నీటి ఎద్దడి ఉన్నా, అవసరానికి మించి ఎక్కువ తడి ఇచ్చినా పూత రాలి దిగుబడి తగ్గుతుందన్నారు. దీని నివారణకు 8-10 లీటర్ల నీటికి ప్లానోఫిక్స్ 2 మి.లీ చొప్పున కలిపి 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఏవోతో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది రామలక్ష్మి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# శానిటేషన్ నిర్మూలనే పంచాయతీల ధ్యేయం

## - ప్రతి కార్యదర్శి అంకితభావంతో విధులు నిర్వహించండి : పత్తికొండ డిఎల్‌పిఓ వీరభద్రప్ప


**చిప్పగిరి, నవంబరు 5, ప్రభాతవార్త**



మారుమూల గ్రామాలలో శానిటేషన్ నిర్మూలనే గ్రామ పంచాయతీల యొక్క ముఖ్య ధ్యేయమని పత్తికొండ డిఎల్‌పిఓ వీరభద్రప్ప పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన చిప్పగిరి సచివాలయంలో ఇంచార్జ్ ఈఓపిఆర్‌డి బాలన్న ఆద్వర్యంలో పంచాయతీ కార్యదర్శులతో కలిసి అత్యవసర ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎల్‌పిఓ వీరభద్రప్ప మాట్లాడుతూ గ్రామాల్లో శానిటేషన్, చెత్త సంపద, డ్రింకింగ్ వాటర్, వీధిలైట్లు, రోడ్లు వంటి వాటికి ముఖ్య ప్రాధాన్యతను పంచాయతీ కార్యదర్శులు ఇవ్వాలన్నారు. శానిటేషన్ ఎప్పటికప్పుడు తొలగించి పరిసరాలను, గ్రామాలలో వీధులను శుభ్రపరిచి ప్రజలు ఆరోగ్యంగా ఉండేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో అంకితభావంతో విధులు నిర్వహించి అధికారులు, ప్రజల మన్ననలు పొందాలని పేర్కొన్నారు. ప్రతి కార్యదర్శి ఈ అంశాలను కచ్చితంగా పాటించాలన్నారు. అలాగే ప్రతి గ్రామంలో తడి, పొడి చెత్తను వేరు చేసి దానిని తీసుకెళ్లి చెత్త సంపద కేంద్రాల్లో ఉంచి దాని ద్వారా కంపోస్ట్ ఎరువుతో ఉపయోగాలను కూడా ప్రజలకు అర్థమయ్యేవిధంగా అవగాహన కల్పించాలన్నారు. పంచాయతీ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు అన్ని గ్రామాలలో కార్యదర్శులు ముందస్తు చర్యలు చేపట్టి సంరక్షించాలని కోరారు. గ్రామాలలో సమయపాలన పాటించక, విధులకు సరిగా హాజరు కాక, ప్రభుత్వ ఆదేశాలను పాటించని కార్యదర్శులపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామన్నారు. అలాగే చిప్పగిరిలో సచివాలయ రోడ్డు నుండి నాగభూషణ్ అంగడివైపు నూతనంగా నిర్మించిన పైప్‌లైన్ నుండి క్రమం తప్పకుండ నీటి సరఫరా అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని డిఎల్‌పిఓ పేర్కొన్నారు. అనంతరం చిప్పగిరి పంచాయతీకి సంబంధించిన రికార్డులను, రికార్డు తీర్మాణాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సురేంద్రనాథ్, నరసింహ, సుధీర్, ప్రమీలతో పాటు తదితర కార్యదర్శులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ దుర్గమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**మద్దికెర, నవంబరు 5, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన మద్దికెరలోని ఎస్‌సి కాలనీ నందు శ్రీ దుర్గా దేవత యొక్క విగ్రహ ప్రతిష్ట మహోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. విగ్రహ ప్రతిష్ట సందర్భంగా పూజారులు కూష్మంకబలి, పూర్ణాహుతి, అమ్మవారి దర్శనం మహా మంగళారతి తదితర పూజలు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతులు ప్రీమియం చెల్లించి ప్రయోజనం పొందండి

**మద్దికెర, నవంబరు 5, ప్రభాతవార్త :** రైతులు తమ పొలాల్లో వేసిన పంటలకు ప్రీమియం చెల్లించి ప్రయోజనం పొందాలని మండల వ్యవసాయాధికారి రవి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రబీ సీజన్ నందు రైతులు వారి యొక్క పంట పొలాల్లో ఏ పంటను వేసినారో ఆ రైతులు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించిన యడల పంట నష్ట పరిహారంపై ప్రయోజనం పొందవచ్చని తెలిపారు. పప్పుశనగ ఎకరాకు రూ.420లు, వరి పంటకు రూ.630, జొన్న రూ.297, వేరుశనగ రూ.480, ఉల్లి పంటకు రూ.1350, టమోటాకు రూ.1500లు ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన కింద వ్యవసాయ కార్యాలయాల్లో చెల్లించాలని వారు తెలిపారు.

# మంత్రి టీజీ భరత్‌పై అసత్య ఆరోపణలు చేస్తే.. సహించం

**- వైసీపీ కార్పొరేటర్‌లు చేసిన కబ్జాలపై కలెక్టరుకు ఫిర్యాదు**
**- మాజీ కార్పొరేటర్ గున్నామార్క్, కార్పొరేటర్లు పరమేష్, క్రాంతికుమార్**



**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 5, ప్రభతవార్తః** కర్నూలు నగర పాలక సంస్థ పరిధిలోని వార్డు నం.23 నందు శ్రీరాంనగర్, సి క్యాంపు పరిసర ప్రాంతాల్లో వైసీపీ కార్పొరేటర్లు కటారి పల్లవి భర్త కటారి సురేష్ ప్రభుత్వ స్థలాలను కబ్జాచేసుకొని బంకులు, టిఫిన్ సెంటర్లు, సర్వీస్ సెంటర్లు, వాటర్ ప్లాంట్, కొట్టం ఒక మిద్దె కొత్తగా నిర్మించారు. ఈవన్ని వైసీపీ నాయకులు, కార్పొరేటర్ భర్త కటార్ సురేష్ ఆధ్వర్యంలో కబ్జాదారుడిగా నడుపుతున్నారని మాజీ కార్పొరేటర్ గున్నా మార్క్, కార్పొరేటర్లు పరమేష్, క్రాంతికుమార్‌లు ఆరోపించారు. ఈమేరకు మంగళవారం టిడిపి కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం వైసీపీ కార్పొరేటర్ కటారి పల్లవి, ఆమె భర్త కటారి సురేష్‌లు జీర్ణించుకోలేకపోతు మంత్రి టీజీ భరత్‌పై తప్పుడు ఆరోపణలు చేశారన్నారు. ఆరోపణలు రుజువుచేయాలని లేనిపక్షంలో బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శ్రీరాంనగర్ వైసీపీ దౌర్జన్య కార్యకర్త చిన్నబాబు సి క్యాంపు క్వార్టర్ నం.సి/ఎ32 నందు పాతసామాన్ల షాపుకు బాడుగకు ఇచ్చి కార్పొరేటర్ భర్త సురేష్ డబ్బులు వసూలుచేసుకుంటున్నారు. సాక్షి ఫోటోగ్రాఫర్ సి క్యాంపు బస్టాప్ దగ్గర బేబి ప్యూరిఫైడ్ మినరల్ వాటర్ ప్లాంట్ అక్రమంగా పెట్టుకున్నారు. శ్రీరాంనగర్ నందు 60 అడుగుల రోడ్డు నందు ఈమధ్యనే అక్రమ పట్టా తెచ్చుకొని పాడుబడిన ఇంటిని అక్రమించుకొని ఈమధ్యనే ఇల్లు నిర్మించుకోవడం జరిగింది.వీటన్నింటిని జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్‌లు టిడిపి నాయకులు, అబ్బాస్, స్వామిరెడ్డి, మోహిద్దిన్, నవీన్, ఫారోజ్‌ఖాన్, ఖాదర్ బాషా, బి సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పంట కాలువను కాపాడండి అంటూ.. ప్రజావేదికలో మొర..

**: నిలిపి వేయాలనే ఉత్తర్వులు ఆగిన నిర్మాణాలు,**
**: చోద్యము చూస్తున్న మున్సిపల్ అధికారులు**





**నంద్యాల, నవంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి**
రాష్ట్రంలో తెలుగు దేశం ప్రభుత్వం అదికారములోకి వచ్చిన పిదప రాష్ట్ర వ్యాప్తంగా అక్రమణల పర్వము కొనసాగుతుంది. పేరు మాత్రమే మా ప్రభుత్వం పారదర్శకతకు మారు పేరు అవినీతి చేసే వారి అంతు చూస్తామని ప్రతికల్లో బారీగా హుందా హెచ్చరికలు చేయడము తప్ప అయరణలో ఎక్కడ జరిగిన దాఖనాలు లేదు. నూతనంగా రాష్ర ంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు జరిగి దాదాపు 100రోజులకు పైగా గడిచి ంది, కాని ఎక్కడ వారు చేసిన అబివృద్ధి మచ్చుకైన కనిపించడము లేదనే అరోపనులు ఉన్నాయి ఒక్క పించనుల పంపినీఅలాగే మద్య దరలు తగ్గించడము అలాగే మిగతావి అన్ని పెరిగాయి. బంగారు వెండి మద్యం దొరుకతుంది కాని ఇసుక చాలా ప్రీయంగా మారింది. తప్ప ఎక్కడ అబివృద్ధి కనుచూపు మేరలోకానరాలేదు. దీనికి ఎక్కడ పడితే అక్కడ కబ్జాలు, అక్రమణలు నిత్యము జరుగుతున్నాయని ప్రజా వేదికలో దరఖాస్తులు ఇస్తున్నారు కాని వాటికి పరిస్కారము ఉత్తర్వుల వరకు మాత్రమే కనిపిస్తుంది .కాని ఎక్కడ పరిష్కారము అయ్యాయని అగుపించడము లేదని జనము అంటున్నారు. అలాంటివి నంద్యాల కోకోల్లలుగా ఉదాహరణకు చూపించవచ్చు నంద్యాట పట్టణంలోని 7వార్డులో పంట కాల్వను అక్రమించి నిరా ్మణాలు జరుపుతున్నారని అ వార్డుకు చెందిన స్వతంత్ర అభ్యర్థి మస్తాన్‌బా 4వ తేదిన ప్రజా వేదికలో పిర్యాదు చేశారు. అయితే దీనితో అక్కడ నిర్మాణాలు నిలిపి వేయాలనా కలెక్ ్టరు ఉత్తరు ంవలు మాత్రము జారీ చేసింది. కాని అక్కడ నిర్మాణాు యదావిదిగా జరుగుతునే ఉన్నాయి.ఈవిషయాలపై విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసకుని వెళ్లుతున్నట్లు వారు చెప్పారు.ప్రభుత్వం భూమిని కాపాడాలని పిర్యాదు చేసిన అదికారులకు చీమకుట్టినట్లు కూడా లేదన్నారు.

# చెత్తను డ్రైనేజీలలో వేస్తే చర్యలు తప్పవు



**నందికొట్కూరు,నవంబర్ 5,ప్రబాతవార్త:** పట్టణంలోని డ్రైనేజీలలో కాలనీ వాసులు చెత్త వేస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి తెలిపారు.మంగళవారం పట్టణంలోని 4వ వార్డులోని బైరెడ్డినగర్, వాల్మీకి నగర్, వడ్డేపేట కాలనీలలో పారిశుధ్యం పనులను కమీషనర్ పరిశీలించారు. ఈ సంధర్బంగా ఆమె మాట్లాడుతు డ్రైనేజీలలో చెత్త వేయడం వలన మురికినీరు నిల్వ కావడంతో వ్యాధులు ప్రభలే అవకాశాలు ఉన్నాయని, కావున కాలనీవాసులు మున్సిపల్ వారు ఏర్పాటు చేసిన తొట్టిలో చెత్తను వేయాలని కమీషనర్ అవగాహన కల్పిస్తూ పలు సూచనలు సలహాలు తెలిపారు.పారిశుధ్య కార్మీకులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని అలసత్వం వహిస్తే తగు చర్యలు తీసుకోవలసి వస్తుందని ఆమె హెచ్చరించారు.

# విద్యహక్కుపై విద్యార్థి సంఘాలు.. కలెక్టరేట్ ముట్టడి



**నంద్యాల. నవంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి**
విద్యా రంగ సమస్యల పరిస్కారముకై విద్యార్థి సంఘాలు కలెక్టరేట్ ముట్టడి చేశారు.మంగళవారము యస్‌యఫ్ఐ కార్యదర్శి రాజా,యంఅర్‌నాయక్ అద్వర్యలో కలక్టరేట్ ముట్టడ కార్యక్రము చేపట్టారు. ఈసందర్భముగా వారు మాట్లాడుతూ పెండిగులో ఉన్న విద్యాదీవెన వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని విద్యా రంగ సమస్యల పరిస్కారానికి చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా వసతి దీవెన విదా దీవెన బకాయిలు 34800కోట్ల రూపాయలు పెండింగులో ఉన్నాయని వీటిని విడుదల చెసా ్తమని అదికారంలోకి రాక ముందు చెప్పినటువంటి కూటమి ప్రభుత్వం నాయకులు నేడు అదికారములోకి వచ్చి తర్వాత కనీసము దాని మీద మాట్లాడటము లేదని విమర్శించారు.చదవు పూర్తి చేసిన విద్యార్థులకు కళాశాలల్లో ఫీజు రీమంబర్సు మెంటు డబ్బు పడకపోవడము వలన తమ సర్టిపికెట్‌ల కోసం పడరాని పాట్లు పడుతున్నారని అదే విదముగా గత పది రోజుల నుండి రాష్ట్రంలో అనేక యూనివర్శిటీలో మరియు మన జిల్ా ్లలో ఉన్నటువటంఇ ఇంజనీరింగు కాలేజిల్లో పిజి రీయంబర్సు మెంటు డబ్బులు ప్రభుత్వం వేయమ కపోవడముతో యాజామాన్యాలు విద్యార్థులే ఫీజులు కట్టాలని ఒత్తిడి చేయడముతో ఫీజు రియంబర్సు మెంట్ డబ్బులు కడతే గాని పరీక్ష ఫీజులు కట్టించుకోమని విద్యార్థులును ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. కావున తక్షణమే పెండింగులో అన్నింటిని విడుదల చేయాలని కోరుతు కలెక్టరేట్‌ముట్టడి చేశామని చెప్పారు.

# క్రీడల్లో నంద్యాల జిల్లాది ప్రత్యేక స్థానం



**నంద్యాల,నవంబర్ 5,ప్రభాతవార్త ప్రతినిధి :**
క్రీడల్లో నంద్యాల జిల్లాది ప్రత్యేక స్థానం అని రామకృష్ణ విద్యాసంస్థల అధినేత రామకృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని స్తానిక రామకృష్ణ పీజి కళాశాల ఎన్జీవో కాలనీ నందు ఉమ్మడి కర్నూలు జిల్లా స్తాయి అండర్ -17/14 బాల బాలికల బేస్‌బాల్ మరియు బాక్సి ంగ్ జిల్లా స్థాయి సెక్షన్స్ ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉమ్మడి జిల్లా పరిధిలోని 600 మంది క్రీడాకారులు సెలెక్షన్స్‌కు హాజరయ్యారు. ఈ సంధర్భంగా రామకృష్ణారెడ్డి, డైరెక్టర్ హేమంత్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభంచారు. నంద్యాల జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ శ్రీనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అనంతరం కార్యక్రమంలో అతిథులు మాట్లాడుతు క్రీడలకు నంద్యాల జిలల్లా పుట్టిల్లు అని జిల్లా పేరును నలుమూలల చాటాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి, ఏపి స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ.పి.రెడ్డి, అధ్యక్ష కార్యదర్శిలు నాగేంద్ర, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డ ఉప ఖజానా కార్యాలయం తనిఖీ



**ఆళ్లగడ్డ, నవంబర్ 5, ప్రభతవార్తః** ఆళ్లగడ్డ పట్టణంలోని ఉప ఖజానా కార్యాలయాన్ని మంగళవారం జిల్లా ఖజానా శాఖధికారి, గణాంకాధికారి ఎం లక్ష్మీదేవి తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఆమె ఆళ్లగడ్డ ఖజానా కార్యాలయానికి చేరుకొని పలు రికార్డులను పరిశీలించారు. ఖజాన ఉద్యోగుల అటెండెన్స్ రిజిష్టర్‌లు, గణాంకవిభాగంకు సంబంధించి రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వివిధశాఖల దస్త్రాలను ఉంచే ఖజానాను కూడ పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పెన్షన్ దారులకు పలు కీలక సూచనలు చేశారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని విశ్రాంత ఉద్యోగులు నామినేషన్ సౌకర్యాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని పెన్షన్ దారుడు జీవించి ఉన్నప్పుడే తమ ఫైల్స్‌లో నామినేషన్ సౌకర్యం ఏర్పాటు చేసుకుంటే భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఆమె తెలిపారు. ఈకార్య క్రమంలో సబ్ ట్రెజరీ అధికారి సుశీల, అకౌంట్ అధికారి, సిబ్బంది ప్రవీణ్‌కుమార్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదానికి గురైన మొక్కజొన్న కోత మిషన్



**మిడుతూరు, నవంబర్05, ప్రభాతవార్త;**



మండలంలోని చింతలపల్లి మజారా గ్రామమైన కాజీపేట గ్రామ పరిధిలోని పొలంలో మద్దిలేటికి చెందిన మొక్కజొన్న మిషన్ అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా కాలిపోయింది. మొక్కజొన్న పంటను కోసి మిషన్ పక్కకు పెట్టి అందరూ భోజనానికి వెళ్లారు. అయితే మిషన్‌లో పంట గ్రాసం అలాగే ఉండడం వల్ల వేడితో ఉన్న ఇంజన్ వల్ల అగ్గి రాజుకుని ఈ ప్రమాదం చోటు చేసుకుంది. దాదాపు రూ.40 లక్షల విలువ గల మిషన్ అగ్నికి ఆహుతయ్యిందని, అప్పు చేసి మిషన్ కొనుగోలు చేశానని, ఈ నష్టం కోలుకోలేనిదని బాధితుడు మద్దిలేటి వాపోయాడు. ప్రభుత్వం తనకు పరిహారం అందజేసి ఆదుకోవాలని కోరాడు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి పై నిఘా..

**- ఎస్ఐ వెంకట నరసింహులు**



**ఆలూరు రూరల్, నవంబర్5, ప్రభాతవార్త:**
మండలంలోని గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి పై నిఘా ఉంచామని ఆలూరు ఎస్ఐ వెంకట నరసింహులు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కురవెల్లి గ్రామంలో పల్లెనిద్ర కార య్రక్రమంలో భాగంగా ఎస్ఐ వెంకట నరసింహులు గ్రామస్తులతో మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని అలాగే రాత్రి సమయాల్లో ద్విచక్ర వాహనాల పై ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ ధరించడంతోపాటు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సారా, మట్కా, పేకాట వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటి వారి పై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తే తమకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు కొనేటిలో పడి వ్యక్తి మృతి



**వెల్దుర్తి, నవంబర్5,ప్రభాతవార్త**
కల్లూరు మండలం ఉలిందకొండ పరిధిలోని కొల్లంపల్లి తాండకు చెందిన వెంకటేష్ నాయక్(38) అనే వ్యక్తి స్థానిక బ్రహ్మగుండం క్షేత్రంలో ప్రమాదవశాత్తు కొనేటిలో పడి మృతిచెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది.స్థానికుల సమాచారం మేరకు ఇతను శివమాల వేసుకునేందుకు బ్రహ్మగుండంకు సామాగ్రితో వచ్చి స్నానమాచరించేందుకు కొనేటిలో దిగాడు.అతను మునిగిపోతుండ డాన్ని అదే కొనేటిలో ఈత పడుతున్న కొందరు పిల్లలు చూసి అతన్ని పైకి లాగి ఒడ్డుకూ చేర్చి అతని నోటిలో నురుగు రావడాన్ని గమనించి ఫిట్స్ వచ్చాయమో అని 10 రుపాయల నాణెంను అతని నుదిటిపై పెట్టి ఒత్తారు.ఇంతలో అక్కడికి ఆర్ఎంపి వైద్యులు ఆ సంఘటన చూసి పరిక్షీంచగా అతను చనిపోయినట్లు గుర్తించారు.ఈ విషయాన్ని అక్కడ ఉన్న వారు పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు కుటుంబసభ్యులకు తెలిపారు.కుటుంబసభ్యులు వచ్చి మృతదేహాన్ని అంత్యక్రియలకై వారి స్వగ్రామానికి తీసుకెళ్లారు.ఇతనికి భార్య చిన్నిబాయి,ఇద్దరు కుమారులు ఉన్నారు.ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఓటరు నమోదు పై విద్యార్థులకు అవగాహన సదస్సు




**బనగానపల్లె, నవంబర్5, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని కంకర గుర్రెడ్డి డిగ్రీ కళాశాల నందు సిప్ అవగాహన సదస్సు ఏరా ్పటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా డిగ్రీ మొదటి మరియు రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఓటరు నమోదు పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్పెషల్ డిపూ ్యటీ కలెక్టర్ రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ 17సంవత్సరాలు పూర్తయి 18సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఓటరు కార్డును ఎలా రిజిస్టర్ చేసుకోవాలి, దాని వల్ల ఉన్న ఉపయోగాల గురించి తెలియజేయడం జరిగింది. అలాగే ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో వజ్రాయుధంతో సమానమన్నారు. ఎన్నికల సమయంలో మనకు నచ్చిన అభ్యర్థిని ఎన్నుకునేందుకు ఓటుహక్కు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. 18సంవత్సరాలు వయస్సు కలిగిన ప్రతిఒక్కరు ఓటరుగా నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు. ఈ కార ్య క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సదాశివమూర్తి, స్పెషల్ డిపూ ్యటీ కలెక్టర్ రాంభూపాల్‌రెడ్డి, తహసీల్దార్లు నారాయణరెడ్డి, సువర్ణదేవి, అనిల్ కుమార్, పవన్ కుమార్‌రెడ్డి, డిపూ ్యటీ తహసీల్దార్ మంజుల, నోడల్ ఆఫీసర్ శ్రీకాంత్‌రెడ్డి, ఏపీఎస్ఎస్‌డీసీ(ఎన్‌టీవో) ఉసేన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు పరిష్కరించేందుకే గ్రామ సభలు

**- తహశీల్దార్ శ్రీనాథ్**

**పెద్దకడుబూరు,నవంబరు 5,ప్రభాతవార్త**
గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన రీభూసర్వేలో ఏర్పడిన భూ సమస్యలను పరిష్కరించేందుకే గ్రామసభలు నిర్వహిస్తున్నామని తహశీల్దార్ శ్రీనాథ్ విలేకర్లకు తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో తహశీల్దార్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న సొసైటీ ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభకు రైతులు తమ భూ సమస్యలు పరిష్కరించుకునేందుకు భారీసంఖ్యలో అర్జీలు పెట్టుకున్నారు. ఉదయం 10గంటల నుండి సాయం త్రం 5గంటల వరకు జరిగిన సభలో రైతులు పాస్‌పుస్తకాల్లో నమోదు కాని పేర్లు,సరైన కొలతలు లేని భూములకు,హద్దులు, తదితర వాటిని పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు అర్జీలు అందచేశారు. ఈ సందర్బంగా తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలో ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామసభలకు రైతుల నుండి మంచి స్పందన వస్తుందని ఈ గ్రామసభలు 12వ తేదీ వరకు జరుగుతాయని,గ్రామసభల్లో రైతులు చెప్పిన భూ సమస్యలను 20రోజుల్లో పరిష్కరిస్తామని ఇందుకు రైతులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ తేజస్విని,విఆర్‌ఓలు నరసప్ప,వీరారెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందచేసిన ఎమ్మెల్యే



**తుగ్గలి,నవంబరు 5,ప్రభాతవార్త**
ప్రజల ఆరోగ్యాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని పత్తికొండ ఎమ్మెల్యే శ్యాంబాబు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెండేకల్లు గ్రామానికి చెందిన అనసూయమ్మకు రూ.59,350ల చెక్కును ఎమ్మెల్యే శ్యాంబాబు అందచేశారు. అలాగే బొల్లవానిపల్లి గ్రామానికి చెందిన విష్ణువర్ధన్‌రెడ్డికి రూ.1,05,343లు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు మాట్లాడుతూ ప్రజలు అనారోగ్యాలపాలై ఆసుపత్రిలో లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టిన ఖర్చులకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎం రిలీఫ్‌ఫండ్ పథకం ప్రజల ఆరోగ్య రక్షణకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందుకున్న లబ్దిదారులు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎస్‌టి సెల్ జిల్లా నాయకుడు రామునాయక్,ఉప్పర్లపల్లి అప్పవేణు, పెండేకల్ మాజీ సర్పంచ్ బర్మావీరేష్,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు రుణాలు సకాలంలో చెల్లించాలి

**- ఏపిఎం అనురాధ**

**వెల్దుర్తి,నవంబర్5,ప్రభాతవార్త :** పొదుపు రుణాలు సకాలంలో చెల్ ్లంచాలని ఏపిఎం అనురాధ అన్నారు.స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం ఆమె గ్రామైఖ్యసంఘం,పొదుపు మహిళలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ పొదుపు సంఘాల ద్వార బ్యాంకు లింకేజి,శ్రీనిధి తదితర రుణాలు తీసుకున్న వారు సకాలంలో చెల్లింపులు చేస్తే అధికంగా రుణాలు తీసుకోవచ్చన్నారు.తద్వార ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చన్నారు.రుణాలన్నీ సకాలంలో చెల్లించిన వారికే రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే ప్రొత్సాహకాలు అందుతాయన్నారు.పొదుపు మహిళందరూ ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని సూచించారు.లేనిచో చర్యల్లో భాగంగా కొత్త రుణాలు రావడం కుదరదన్నారు.ఈ కార్యక్రమంలో సిసి ఫాతిమా,గ్రామైఖ్యసంఘం,పొదుపు మహిళలు,విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ తీర్థం పుచ్చుకోనున్న రోళ్లపాడు వైకాపా సర్పంచ్

**మిడుతూరు, నవంబర్05, ప్రభాతవార్త;**



మండలంలోని రోళ్లపాడు వైకాపా గ్రామ సర్పంచ్ వెంకటరామిరెడ్డి బుధవారం టీడీపీ పార్టీ తీర్థం పుచ్చకోనున్నారు. నేడు గ్రామానికి నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి రోళ్లపాడుకు వస్తున్న సందర్భంగా, ఆమె సమక్షంలో వెంకటరామిరెడ్డి టీడీపీ పార్టీలో చేరనున్నారు.

# నకిలీ దివ్యాంగులతో ప్రభుత్వ ఖజానాకు భారీ గండి..!?

: విచారణ చేస్తే బయట పడనున్న నకిలీలు

**నంద్యాల, నవంబరు 5,ప్రభాతవార్త**
**ప్రబాతవార్త ప్రతినిధి**
రాష్ట్రంలోదివ్యాంగులను సానుబూతిలో చూడాలని వారి పట్ల జాతి ప్రేమ కరుణ చూపాలని గొప్ప గొప్ప లెక్చర్లు ఇస్తున్నారు. అయితేదివ్యాంగుల పేరుతో గత ప్రభుత్వం హయాంలో నకిలీ వికలాంగులు అవతారమెత్తారు.ప్రభుత్వంలోమ ఉన్న కొందరి అవినీతి పరులను అడ్డు పెట్టుకుని తమ పబ్బము గుడుపుకున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. వికలాంగుడంటే తన పనులను తాను చేసుకోక ఇతరుల మీద అదారపడి అతనికి మరోకరి సహాయం అవసరము అయితే అతనిని విలకలాంగుడు అంటారు కాని జిల్లా పలు నియోజక వర్గాల్లో గత ప్రభుత్వంలో కొందరి చోట, నాయకులు, అవదినీతి అదికారులను అడ్డుపెట్టుకుపని ఏకంగా సదరన్ క్యాంపులో చేసి మాయతో దొ5ంగ సట్టిపికెట్లు పొందారు.అయితే నాడు అది ప్రభుత్వంనకు బారము కాలేదు కాని నేటి ప్రభుత్వం వారికి రూ 6000, 10000, 15000 దాకా పించనులు ఇస్తుండముతో తడిచి మోపెడు అవతుంది అయినా పర్వాలేదు నిజమైన వారికి ఇస్తున్నారంటే కాదు.. దీనితో ప్రభుత్వానికి బారీ గండి పడుతుంది. నంద్యాల పట్టణంలో విశ్వనగరులో ఎలాంటి విలకలాంగత్వం లేక పోయిన ఒ వ్యక్తి ఏకంగా రూ 6000 పించనులు పొందుతున్నారు. అలాగే కోవెలకుంట్ల లో దాదాపు 10మంది ఎలాంటి దివ్యాంగులు కాక పోయిన కూడా వికలాంగుల పించను పొందతున్నారు. వీరు ఎవరి సహాయం లేకుండానే వారి పనులు వారు చేస్తు ఇతరుల పనులు కూడా యద్దేశ్చంగా చేసి పెట్టుతున్నారు. కోవెలకుంట్ల పట్టణంలో పోలీసు సర్కికల సర్కిల్ కార్యాలయానికి కూత వేటు దూరము ఒక వ్యక్తి వికలాంగత్వం లేక పోయిన కూడా పించను పొందతున్నారు. అలాగే ఓ అదికార పార్టికి చెందిన చోట లీడరుకూడా పించను అందుతుంది. వీరే కాదు కోవెలకుంట్ల నంద్యాల, అళ్లగడ్డ, అలాగే మొత్తం జిల్లా వ్యాప్తంగా ఈ దివ్యాంగుల సదరన్ సట్టిఫికెట్లను చెక్ చేస్తే అసలు నిజాలు బయట పడతాయని పలువరు అంటున్నారు.